విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 30-05-2025 | సంపుటి : 11 | సంచిక : 126 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# మహానాడు గ్రాండ్ సక్సెస్.. మీ రుణం తీర్చుకుంటా: సీఎం చంద్రబాబు



కడప, మే 29: కడప మహానాడు గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కడప టీడీపీ మహానాడు బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ఈ సందర్భంగా జై తెలుగుదేశం అని కార్యకర్తలతో చెప్పించారు ముఖ్యమంత్రి. రాయలసీమ గర్జన రాష్ట్రం అంతా మారుమ్రోగాలన్నారు. జనసంద్రంగా కడప నిండిపోయిందన్నారు. ఎన్నోసార్లు కడపకు వచ్చానని.. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీ మహానాడుకు రావడం చూసి కొండంత ధైర్యం వచ్చిందన్నారు. కడపలో మహానాడు పెడితే చాలామంది అనుమానించారని సీఎం తెలిపారు.

**పదికి పది గెలుస్తాం**

కానీ కడప టీడీపీ అడ్డా అని నిరూపించేందుకే మహానాడు ఇక్కడ పెట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు దేవునిగడపలో జరిగిందని.. రెస్పాన్స్ అదిరిందన్నారు. మహానాడు సూపర్ హిట్ అయ్యిందని అన్నారు. కడప రాజకీయం మారబోతోందని.. కడప గడపలో మార్పు కనిపిస్తుందని గత ఎన్నికల ప్రచారంలో చెప్పానన్నారు. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో కడపతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన విజయం సాధించామన్నారు. ఉమ్మడి కడపలో పదికి ఏడు స్థానాలు గెలిచామని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి కష్టపడితే 2029 ఎన్నికల్లో పదికి పదికి స్థానాలు గెలుచుకుంటామని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో రాయలసీమ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, 52 సీట్లకు 45 సీట్లతో కూటమిని గెలిపించారన్నారు. వైసీపీకి రాయలసీమలో ఏడు సీట్లు వస్తే టీడీపీ కూటమికి ఒక్క ఉమ్మడి కడప జిల్లాలోనే ఏడు సీట్లతో గెలిపించారన్నారు. ఈ తీర్పును మనం అర్థం చేసుకున్నామని.. కానీ ఓడిపోయిన పార్టీ ఇంకా అర్థం చేసుకోలేదని మండిపడ్డారు. టీడీపీ అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**అలాంటి వారు ఉండటం పార్టీకి అదృష్టం**

అవమానాలు, అక్రమ కేసులు, నిర్బంధాలు అన్నింటినీ ఎదుర్కొన్నారని.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటే అది కార్యకర్తలు, నేతలు త్యాగాలే అని తెలిపారు. మెజార్టీలు అత్యధికంగా వచ్చాయన్నారు. ఏడాది క్రితం రాష్ట్రం విధ్వంస పాలనతో 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని విమర్శించారు. 'కష్టాలు, సవాళ్లను చూసి నేను భయపడలేదు. నేను క్లెమోర్ మైన్‌లకు భయపడలేదు. వీటికి భయపడతానా' అని ప్రశ్నించారు చంద్రబాబు. సైకిళ్లు వేసుకుని కడప మహానాడుకు వచ్చారంటూ.. కోడూరు నుంచి సైకిల్ వేసుకుని వచ్చిన వ్యక్తిని సభా వేదికపై సీఎం చూపించారు. ఇటువంటి కార్యకర్తలు ఏ పార్టీకైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఇటువంటి కార్యకర్తలు ఉండటం పార్టీకి అదృష్టం అని అన్నారు.

**భూసమస్య లేకుండా చేస్తా**

అన్న క్యాంటీన్లు తెరవడం, రోడ్లు బాగుచేయడం, పెన్షన్లు 4 వేలు చేయడం, దేవాలయాల్లో అన్నదానం ప్రారంభం విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కేంద్ర పథకాలు నిధులు డైవర్ట్ చేశారని మండిపడ్డారు. తాను వెంటనే పథకాలను పునరుద్ధరించానని తెలిపారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అని.. బీసీల కోసం బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు పెట్టామని చెప్పారు. పలు బీసీ వర్గాలకు ఇచ్చిన పథకాలను సీఎం గుర్తుచేశారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఫ్రీ గా సోలార్ విద్యుత్ ఇస్తామన్నారు. రైతులకు వ్యవసాయ పంపు సెట్లు వద్ద సోలార్ విద్యుత్ పెట్టుకోవాలని సీఎం చెప్పారు. ఉద్యోగులను గత ప్రభుత్వం అవమానాలకు గురి చేసిందని.. కానీ ఇప్పుడు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని తెలిపారు. వారికి ఇప్పటికే రూ.7 వేల 500 కోట్లు బకాయిలు ఇచ్చామన్నారు. కూటమి రాగానే ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేశామని తెలిపారు. రాబోయే మహానాడుకు భూ సమస్యలు లేకుండా చేస్తానంటూ ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు.

**ఇక్కడ ఉంది సీబీఎన్.. గుర్తుపెట్టుకోండి**

దేశానికి టెర్రరిస్ట్‌ల వలన చాలా నష్టం జరుగుతోందన్నారు. మన దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదులు వలన నష్టం కలుగుతోందన్నారు. నాసిరకం మద్యం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. గంజాయ్ వలన అనేక మంది భవిష్యత్ నాశనం అయిందని అన్నారు. అడవులను ఆక్రమించుకొని ఎస్టేట్‌లు కడతారని ఫైర్ అయ్యారు. 'ఆర్థిక ఉగ్రవాదులు గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తా. డ్రగ్స్ అమ్మే వారికి అదే చివరి రోజు అవుతుంది. ఇక్కడ ఉంది సీబీఎన్ అని గుర్తు పెట్టుకోండి' అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో దీటైన జవాబిచ్చాం..

## సిక్కిం రాష్ట్ర అవతరణ వేడుకల్లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న సిక్కిం ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. వర్చువల్‌గా వారిని ఉద్దేశించి ప్రసంగించారు. సిక్కిం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని రకాలుగా సాయం చేస్తానని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు.'పర్యాటక రంగ ప్రభావం ఎంత గొప్పదో సిక్కిం ప్రజలకు తెలుసు. పర్యాటకం అంటే విభిన్నత్వానికి ప్రతీక. ఇక, పహల్గాం ఘటన భారత్‌పై జరిగిన ఉగ్రదాడి మాత్రమే కాదు. మానవత్వం, సోదరభావంపై జరిగిన దాడి''ఎన్నో భారతీయ కుటుంబాల సంతోషాన్ని టెర్రరిస్టులు హరించారు. భారత్‌లో చీలిక తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే, భారత ఐకమత్యం ఎంత గొప్పదో ప్రపంచం చూసింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా దేశమంతా ఒక్కటై ఉగ్రవాదులకు దీటుగా బదులిచ్చింది. ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమవడంతో పాక్ ఆక్రోశంతో మన సైన్యం, పౌరులపై దాడులకు తెగబడింది. దీంతో పాక్ బండారం బయటపడింది. పాక్ వైమానిక స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయడం ద్వారా భారత స్పందన ఎంత తీవ్రంగా ఉంటుందో వాళ్లకు చూపించాము' అని ప్రధాని మోదీ అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని.. రాష్ట్రంలో పలు అభివృద్ధికారక ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. నమ్చీ జిల్లాలో రూ.750 కోట్లతో నిర్మించనున్న 500 పడకల జిల్లా ఆసుపత్రి, సాంగాచోలింగ్‌లోని ప్యాసెంజర్ రోప్‌వే, గాంగ్‌టాక్ జిల్లాలోని అటల్ అమృత్ ఉద్యాన వనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలే కేంద్రంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఢిల్లీలో జరిగిందన్న విషయాన్నీ మోదీ పేర్కొన్నారు. ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. దీంతో, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు.వాస్తవానికి ప్రధాని మోదీ సిక్కిం అవతరణ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రాన్ని సందర్శించాల్సి ఉంది. అయితే, అనుకూలించక పోవడంతో ఆయన పశ్చిమ బెంగాల్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది.బాగ్డోగ్రా నుంచి ఆయన వర్చువల్‌గా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

# భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు గర్వంగా ఫీలవుతున్నారు: అసదుద్దీన్ ఒవైసీ

న్యూఢిల్లీ: ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న పాకిస్థాన్‌ను నిలదీసేందుకు భారత ఎంపీల బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సౌదీ అరేబియాకు వెళ్లిన బృందంలో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారు. ఆయన అక్కడ మాట్లాడుతూ.. భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఇది గర్వకారణమన్నారు. భారత్‌లో ఎంతో మంది ఇస్లామిక్ పండితులు ఉన్నట్లు ఆయన చెప్పారు. తామే ముస్లిం దేశస్థులమని అరబ్ ప్రపంచాన్ని పాకిస్థాన్ తప్పుదోవ పట్టిస్తోందని, ఇండియా ముస్లింలకు వ్యతిరేకమన్న సంకేతాన్ని ఆ దేశం ఇస్తున్నదని ఆరోపించారు.ఇండియాలో 24 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, ఇక్కడ ఉన్న ఇస్లామిక్ పండితులు మరెక్కడా లేరన్నారు. అత్యుత్తమైన అరబిక్ భాషను మాట్లాడుతారని చెప్పారు. ముస్లిం దేశం కావడం వల్లే పాకిస్థాన్‌ను ఇండియా వేధిస్తున్నట్లు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అసదుద్దీన్ పేర్కొన్నారు.

# టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీ అడ్రస్ లేకుండా పోయింది: లోకేష్




అమరావతి: టీడీపీ కార్యకర్తల పోరాటంతో వైసీపీఅడ్రస్ లేకుండా పోయిందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోందని తెలిపారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు గెలవడం ఆల్‌టైమ్ రికార్డ్ అని అభివర్ణించారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదిక నుంచి లోకేష్ ప్రసంగించారు. టీడీపీ కార్యకర్తల పోరాటంతోనే ఈ విజయం దక్కిందని కొనియాడారు. జెండా పీకేస్తామన్నవాళ్లు అడ్రస్ లేకుండా పోయారని మంత్రి నారా లోకేష్ విమర్శించారు.వై నాట్ 175 అన్నవారికి ప్రతిపక్ష హోదా కూడా రాలేదని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. సీబీఎన్ అంటే.. అభివృద్ధి, సంక్షేమం, మనందరి ధైర్యమని ఉద్ఘాటించారు. సీబీఎన్ అంటే.. పేదల చిరునవ్వు అని తెలిపారు. గతంలో ప్రశ్నిస్తే కేసులు.. పోరాడితే అరెస్టులు ఉండేవని చెప్పారు. తనపైనా 23 కేసులు పెట్టారు.. అయినా వెనక్కు తగ్గేదేలేదని అన్నారు. వైసీపీ హయాంలో జే బ్రాండ్ మద్యంతో 30 వేలమందిని చంపేశారని మండిపడ్డారు. నకిలీ మద్యంతో వేలకోట్లు లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే కూటమి ఏర్పడిందని అన్నారు. అందరం జెండా, ఎజెండా పక్కన పెట్టి పనిచేశామని గుర్తుచేశారు. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటూ సాగుతున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

**టీడీపీలో కార్యకర్తే అధినేత..**

'రానున్న జూన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి టీచర్ల నియామకం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. టీడీపీలో కార్యకర్తే అధినేత. కోటిమందికి పైగా సభ్యత్వం పసుపు జెండా పవర్. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నాం. పనిచేసే ప్రతి కార్యకర్తను ప్రోత్సహిస్తాం. ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాయలసీమ డిక్లరేషన్‌కు నేను కట్టుబడి ఉన్నాను. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చర్ హబ్‌లుగా మారుస్తున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ మన ఎజెండా. కూటమి ప్రభుత్వానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. ప్రజలను జగన్ ఏనాడైనా కలిశారా. సామాన్యులకు ఇప్పటికీ తాడేపల్లి తలుపులు తెరుచుకోవు. 151 సీట్ల నుంచి 11కి ఎందుకు పడిపోయారో ఆలోచించుకోవాలి. అధికారంలో ఉన్నామన్న అహంకారం ఎప్పుడూ ఉండకూడదు.. ఎంత ఎత్తుకు ఎదిగినా నేలపైనే నిలబడాలి. తల్లి, చెల్లిని మెడపట్టి గెంటేసింది ఎవరు. బాబాయ్‌ను చంపేసిందెవరు. జే బ్రాండ్ మద్యం తీసుకొచ్చిందెవరు. ఎర్ర బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు. రెడ్‌బుక్ రెడ్‌బుక్ అంటూ ఎందుకయ్యా ఏడుస్తున్నారు... రెడ్‌బుక్ చూసి వణికిపోతున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారో.. వారి కోసమే రెడ్‌బుక్ అని చెప్పా. రెడ్‌బుక్‌ను చూసి ఒకరికి గుండెపోటు వచ్చింది.. మరొకరు బాత్‌రూమ్‌లో పడి చేయి విరగ్గొట్టుకున్నారు.. ఇంకో వ్యక్తి ఏమయ్యారో మీకందరికీ తెలుసు. ప్రభుత్వంలో సుస్థిరత ఉండాలి, అప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యం అవుతుంది, గుజరాత్, ఒడిశా అలానే అభివృద్ధి చెందాయి' అని లోకేష్ పేర్కొన్నారు.


# రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువుల పంపిణీ.. ఎందుకంటే..



విజయవాడ, మే 29: బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకే రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ చేపడుతున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తామన్నారు. అందుకోసం దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. గురువారం విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపోస్ మిషన్ తోపాటు ఎలక్ట్రానిక్ కాటా పని తీరును మంత్రి నాదెండ్ల మనోహర్ శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గతంలో రేషన్ వస్తువులను ఉదయం 8 నుంచి 12 గంటలు, సాయంత్రం 4 నుంచి 8 గంటల మధ్య పంపిణీ జరిగేదన్నారు. ఇలా గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసిందంటూ ఆయన విమర్శించారు. దీని వల్ల రూ. వేల కోట్లు దుర్వినియోగం అయ్యేలా

(మిగతా 8లో )

# పీవోకేపై రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు..



న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నాయి. అయితే కాల్పుల విరమణకు ఒప్పుకున్న ఇండియా.. శత్రుదేశాన్ని మాత్రం వదలడం లేదు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ నిజస్వరూపాన్ని ప్రపంచ దేశాల ముందు బయటపెడుతోంది. అఖిలపక్ష ఎంపీల బృందాన్ని విదేశాలకు పంపించిన మోదీ సర్కారు.. పాక్ కుట్రలు, కుతంత్రాలను బట్టబయలు చేస్తోంది. అన్ని వైపుల నుంచి శత్రుదేశాన్ని అష్టదిగ్బంధం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మూడు చెరువుల నీళ్లు తాగిస్తూ.. మనతో పెట్టుకోవాలంటే వణికేలా చేస్తోంది. ఈ తరుణంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదేనని ఆయన అన్నారు. అక్కడి ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో పీవోకేను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

శుక్రవారం 30-05-2025

## భారీగా పెరుగుతున్న డిఫెన్స్ ఆర్డర్లు

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంపై ప్రపంచ దేశాల వైఖరి ఒక్కసారిగా మారిపోయింది.. అమెరికా లాంటి దేశం కూడా మన గురించి ప్రత్యేకంగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇక ఇతర దేశాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సాయుధ సంపత్తి.. ఆయుధ సామర్థ్యం ప్రపంచానికి సరికొత్తగా తెలిసింది. ఇక ఉగ్రవాద దేశం పాక్ కు ఐతే ఎన్నో విధాలుగా నష్టం జరిగింది. ఉగ్రవాద స్థావరాలు నేలకూలిపోయాయి. విలువైన జలాలు ఆగిపోయాయి. పంట పొలాలు ఎండిపోతున్నాయి. తినడానికి తిండి గింజలు కరువయ్యాయి. మొత్తంగా చెప్పాలంటే తాగడానికి కూడా ఇప్పుడు అక్కడ నీరు లేదు. దేహి అంటూ చివరికి మన పాదాల మీద పడాల్సిన పరిస్థితి అక్కడి ప్రజలకు ఏర్పడింది. ఇప్పటికే నీటి కోసం మన దేశానికి ఉగ్రవాద దేశం అనేకసార్లు లేఖలు రాసింది. అయినప్పటికీ భారత్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.ఆపరేషన్ సిందూర్ మనకు అనేక ప్రయోజనాలను అందించింది. ఇందులో ఒకటి శత్రుదేశంలో దాక్కుని ఉన్న ముష్కరులను సర్వనాశనం చేయగా.. మరపక మన ఆయుధాల పనితీరు ఎంత కచ్చితంగా ఉన్నాయో ప్రపంచానికి తెలిసాయి. కేవలం ఫారిన్ కంట్రీస్ వెపన్స్ మీద ఆధారపడకుండా.. వాటికి ఇండియన్ టెక్నాలజీ జత చేయడం వల్ల ఊహించిన దానికంటే ఎక్కువ ఫలితాలు వచ్చాయని డిఫెన్స్ నిపుణులు చెబుతున్నారు. ఇజ్రాయిల్ నుంచి ఇండియన్ డిఫెన్స్ సంస్థ అయినటువంటి నైబీ లిమిటెడ్ కు భారీ ఆర్డర్ ఇచ్చింది. యూనివర్సల్ రాకెట్ లాంచర్లను సరఫరా చేయాలని కోరింది. ఈ ఆర్డర్ విలువ 150 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. గడచిన కొన్ని వారాలుగా నేషనల్ డిఫెన్స్ స్టాక్ పై ఇన్వెస్టర్లు ఫోకస్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజా డీల్ వల్ల నైబ్ కంపెనీ షేర్ల ధర ఏకంగా 5% గ్రోత్ రిజిస్టర్ చేసింది. స్మాల్ క్యాప్ డిఫెన్స్ కంపెనీ స్టాక్ ధర ప్రస్తుతం ఒక్కొక్కటి 1602 రూపాయల వద్ద ట్రేడింగ్ సాగింది. గడిచిన 52 వారాల గరిష్ట ధర 2045 గా ఉన్న విషయం విధితమే. నైబీ సంస్థ పూణే కేంద్రంగా కార్యకలాపాల సాగిస్తోంది. 300 కిలోమీటర్ల రేడియస్ లో పనిచేయగలగే రాకెట్ లాంచర్లను తయారు చేయడం ఈ సంస్థకున్న ప్రత్యేకత. ఈ కంపెనీ ఇజ్రాయిల్ దేశానికి రాకెట్ లాంచర్లను 2027 నవంబర్ మూడు నాటికి అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ లాంచర్లను ఏ సంస్థ డెలివరీ అందుకుంటున్నదో.. ఆ వివరాలను నైబీ సంస్థ గోప్యంగా ఉంచింది. ఇక కంపెనీ రిసీవ్ చేసుకున్న ఆర్డర్ ప్రపంచ స్థాయిలో అతెంటిఫికేషన్ ఇస్తుందని.. బిజినెస్ గ్రోత్ కు ఉపయోగపడుతుందని డిఫెన్స్ వర్గాలు అంటున్నాయి. ఇక దేశంలోని మొట్టమొదటిసారిగా నైబి సంస్థ వరల్డ్ మార్కెట్లో పాగా వెయ్యడానికి హైటెక్ యూనివర్సల్ రాకెట్ లాంచర్ లు తయారు చేస్తోంది. గడచిన ఐదు సంవత్సరాలలో నైబీ సంస్థ 16వేల శాతం రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. జూన్ 2020లో ఈ సంస్థ స్టాక్ ధర ఒక్కొక్కటి 9.93 గా ఉండటం విశేషం. కానీ ప్రస్తుతం అది 1600 పెరిగిపోయింది. ఇక గడిచిన నెలల కాలంలో స్టాక్ గ్రోత్ 18% పెరిగింది.భారత్ రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి కావేరి ఇంజిన్ ప్రాజెక్ట్ ఒక కీలకమైన ప్రయత్నం. 1980లలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, స్వదేశీ ఫైటర్ జెట్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసి, విదేశీ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ ద్వారా రక్షణ నిపుణులు, ఔత్సాహికులు, సామాన్య పౌరులు ఈ ప్రాజెక్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఉద్యమం భారత వాయుసేన సాంకేతికతలో ఆత్మనిర్భరత సాధించే దిశగా ఒక బలమైన పిలుపునిస్తోంది.కావేరి ఇంజిన్‌ను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ అభివృద్ధి చేసింది. ఈ లో?బైపాస్, ట్విన్?స్పూల్ టర్బోఫ్యాన్ ఇంజిన్‌ను 80 కిలో న్యూటన్ల థ్రస్ట్ ఉత్పత్తి చేసేలా రూపొందించారు, ప్రధానంగా లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్‌కు శక్తినిచ్చేందుకు. అయితే, థ్రస్ట్ లోపాలు, బరువు సమస్యలు, అణ్వస్త్ర పరీక్షల వల్ల విధించిన అంతర్జాతీయ ఆంక్షలు ఈ ప్రాజెక్ట్‌ను ఆలస్యం చేశాయి. ఫలితంగా, తేజస్ విమానాలు అమెరికా జనరల్ ఎలక్ట్రిక్ ఈ404 ఇంజిన్లను ఉపయోగించాయి.కావేరి ఇంజిన్ ప్రాజెక్ట్ అనేక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొంది. ఏరోథర్మల్ డైనమిక్స్, సింగిల్ క్రిస్టల్ బ్లేడ్ తయారీ, స్క్రాచ్ కంట్రోల్ సిస్టమ్ వంటి అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భారత్‌కు అనుభవం తక్కువగా ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత, పశ్చిమ దేశాల సాంకేతిక ఆధిపత్యం కూడా ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి. అయినప్పటికీ, ఇటీవలి సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్‌లో గణనీయమైన పురోగతి సాధించారు. కావేరి డెరివేటివ్ ఇంజిన్ కిలో న్యూటన్ల డ్రై థ్రస్ట్‌ను సాధించి, 2024లో ఫ్లైట్ టెస్టింగ్‌కు అనుమతి పొందింది. ఈ ఇంజిన్‌ను మానవ రహిత యుద్ధ విమానం 'ఘాతక్'లో ఉపయోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో నిలిచింది, ఇది భారత పౌరులు, రక్షణ నిపుణులు, ఔత్సాహికుల ఏకగ్రీవ ఆకాంక్షను ప్రతిబింబిస్తోంది. ఈ ఉద్యమం భారత్‌ను విదేశీ ఇంజిన్లపై ఆధారపడకుండా చేయడం, జాతీయ భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఏప్రిల్ 30, 2025న కావేరి ప్రాజెక్ట్‌కు అదనపు నిధులను ప్రకటించడంతో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌కు మరింత నిధులు, వనరులు కేటాయించాలని నెటిజన్లు కోరుతున్నారు.

# తీగ దొరికింది..డొంక కదిలింది

సూర్యాపేట,సూర్యాపేటలో సంచలనం సృష్టించిన పిల్లల అక్రమ రవాణా ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు చెందిన 13 మంది సభ్యులను అదుపులోకి తీసుకున్నామని, ఇప్పటివరకు 28 మంది చిన్నారులను అక్రమంగా రవాణా చేసినట్లు గుర్తించామని సూర్యాపేట ఎస్పీ నరసింహ మీడియా కు వెల్లడించారు.ఈ కేసులో పది మంది చిన్నారులను పోలీసులు సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఏడుగురు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. టేకుమట్ల గ్రామంలో అక్రమ దత్తతకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..పోలీసుల దర్యాప్తులో అబ్బుర పరిచే విషయాలు వెలుగు చూశాయి. సూర్యాపేట పట్టణానికి చెందిన యాదగిరి, ఉమారాణి అనే వ్యక్తులు ఈ ముఠాకు ప్రధాన సూత్రధారులుగా గుర్తించారు. వీరు తమ కోడిగుడ్ల పంపిణీ వృత్తిని అడ్డుపెట్టుకొని, పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి తెలుసుకునేవారు. ఆడ, మగ శిశువులను బట్టి రూ. 10 వేల నుంచి రూ. 2 లక్షల వరకు కమిషన్ తీసుకుని, మొత్తం రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు బేరం కుదుర్చుకొని అక్రమంగా దత్తత తీసుకున్న పిల్లలను వారికి అందించేవారు. ఈ ముఠాకు మహారాష్ట్ర, గుజరాత్,

### అక్రమ శిశు విక్రయాలలో అంతర్రాష్ట్ర నెట్ వర్క్

ముంబయి వంటి రాష్ట్రాలతో కూడా సంబంధాలున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.ముఠాలోని ఏ6, ఏ8, ఏ9, ఏ10, ఏ11 నిందితులపై గతంలో మేడిపల్లి, మునగాల, మంగళగిరి, జనగాం సీఐడీ, ముంబైలలో కూడా ఇలాంటి కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇది వారి నేర చరిత్రను, ఈ దందా ఎంత పెద్ద ఎత్తున సాగుతోందో వెల్లడిస్తోంది. బుధవారం ఉదయం అక్రమ దత్తతలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు, అక్రమంగా దత్తత తీసుకున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి ఒప్పుకోలు ఆధారంగా ఏ1, ఏ2 లను అరెస్ట్ చేశారు. అదే సమయంలో, శిశువుల అక్రమ రవాణా గురించి చర్చించడానికి ముఠా సభ్యులు సూర్యాపేట హైటెక్ బస్టాండ్ వద్ద ఉన్నారని తెలియడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని ఏ3 నుండి ఏ13 వరకు ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు.ఈ శిశు విక్రయాల ముఠా గుట్టు రట్టయిన తర్వాత, తీగ లాగితే డొంక కదిలిన చందంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో బాధితులు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్కు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు లేక బాధపడుతున్న తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకొని లక్షల రూపాయలు దండుకొని పసికందులను అప్పజెప్పి సొమ్ము చేసుకున్న ఈ ముఠా నిర్వాకం ఇప్పుడు వేలాది మందిని షాక్కు గురిచేసింది.జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్, 2015 ప్రకారం, పిల్లలను అక్రమంగా విక్రయించడం లేదా కొనుగోలు చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది.ఈ చట్టం పిల్లల ఉత్తమ ప్రయోజనాలను పరిరక్షించడంపై దృష్టి పెడుతుంది. అలాగే, సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021 వంటివి అక్రమ సరోగసీని నిరోధిస్తాయి.ఈ కేసు అనేక సామాజిక, నైతిక ప్రశ్నలను లేవనెత్తుతోంది. పిల్లల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, సరైన దత్తత ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉంది. నాలుగు సంవత్సరాలుగా కంటికి రెప్పలా పెంచుకున్న పిల్లలను దూరం చేసుకోవాల్సిన తల్లిదండ్రుల బాధ, అక్రమ రవాణాకు పాల్పడిన వారికి చట్టం విధించే శిక్ష.. ఈ కథలో చివరికి ఎవరు విజేత గా నిలుస్తారు..? ఎవరు బాధితులు? చిన్నారుల భవిష్యత్తు ఏంటి? ఈ దర్యాప్తులో ఇంకెన్ని నిజాలు వెలుగులోకి వస్తాయో.

# ఇక ఇంటర్నెట్ విప్లవమేనా

న్యూఢిల్లీ, మే 29, భారత దేశంలో ఇంటర్నెట్ సేవలు అంటే అందరూ జియో గురించే చెబుతారు. జియో రాకతో టెలికం రంగంలో సంచలనంగా మారింది. తక్కువ ధరతో ఎక్కువ స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తోంది. ప్రస్తుతం దేశంలో జియో, భారతి టెల్ టాప్‌లో ఉన్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ వినియోగం కూడా పెరిగింది. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ఎక్స్ సంస్థ అందిస్తున్న స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు భారతదేశంలో త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ సేవలు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన, నమ్మదగిన ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌వోఐ) పొందిన స్టార్‌లింక్, భారత మార్కెట్‌లో పోటీతత్వ ధరలతో సేవలను అందించేందుకు సన్నద్ధమవుతోంది. స్టార్‌లింక్ అనేది స్పేస్ఎక్స్ అభివృద్ధి చేసిన శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవ, ఇది లో-ఎర్త్ ఆర్బిట్ (ఎల్ఈవో) శాటిలైట్‌ల ద్వారా హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందిస్తుంది. సంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు భిన్నంగా, ఇది ఫైబర్ కేబుల్స్ లేదా సెల్ టవర్‌లపై ఆధారపడకుండా, ఆకాశంలో స్పష్టమైన దృశ్యం ఉన్న ఏ ప్రాంతంలోనైనా ఇంటర్నెట్‌ను అందిస్తుంది. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మరియు వ్యాపారాలకు ఈ సేవలు గణనీయమైన ప్రయోజనం చేకూర్చనున్నాయి.స్టార్‌లింక్ ఇప్పటికే 100కి పైగా దేశాల్లో సేవలను అందిస్తోంది, ఇందులో భూటాన్, బంగ్లాదేశ్ వంటి దక్షిణాసియా దేశాలు కూడా ఉన్నాయి. భారతదేశంలో ఈ సేవలు ప్రారంభమైతే, డిజిటల్ డివైడ్‌ను తగ్గించడంలో, రిమోట్ ప్రాంతాల్లో కనెక్టివిటీని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.స్టార్‌లింక్ భారతదేశంలో పరిచయ ఆఫర్‌లలో భాగంగా నెలకు 850 రూపాయల (సుమారు 10 డాలర్లు) వద్ద అపరిమిత డేటా ప్లాన్‌లను అందించే అవకాశం ఉంది. ఇది యునైటెడ్ స్టేట్స్‌లోని రెసిడెన్షియల్ లైట్ ప్లాన్(నెలకు 80 డాలర్లు) లేదా భూటాన్‌లోని ప్లాన్‌ల (నెలకు 3వేలు-4,200 రూపాయలు)తో పోలిస్తే చాలా తక్కువ. అయితే, ఈ పరిచయ ధరలు ప్రమోషనల్ ఆఫర్‌లలో భాగంగా మాత్రమే ఉండవచ్చు, ఆ తర్వాత నెలవారీ ఛార్జీలు రూ.3 వేల నుంచి రూ.7 వేల వరకు ఉండే అవకాశం ఉంది. వినియోగదారులు స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది, ఇందులో శాటిలైట్ డిష్, వై-ఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర ప్రపంచవ్యాప్తంగా 250-380 డాలర్ల (21,300-32,400 రూపాయలు) మధ్య ఉంది, కానీ భారతదేశంలో రూ.25 వేల నుంచి రూ.35 వేల మధ్య ఉండవచ్చని అంచనా. ఈ ఒక్కసారి ఖర్చు, సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోలిస్తే ఎక్కువగా ఉండవచ్చు, ఇది భారతదేశంలో సగటున 700-1,500 రూపాయల నెలవారీ ధరతో అందుబాటులో ఉంటుంది.స్టార్‌లింక్ భారతదేశంలో 25-220 ఎంబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ సేవలను అందించనుంది. ఇది సాంప్రదాయ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కంటే తక్కువ లేటెన్సీ (25 మిల్లీసెకండ్లు)తో ఉంటుంది. ఈ వేగం వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, రిమోట్ వర్కింగ్ వంటి అనేక ఆధునిక అవసరాలకు అనుకూలంగా ఉంటుంది. అయితే, స్టార్‌లింక్ యొక్క శాటిలైట్‌ల సంఖ్య (ప్రస్తుతం 7 వేలకు పైగా) భారతదేశం వంటి జనాభా ఎక్కువగా ఉన్న దేశంలో సామర్థ్య పరిమితులను ఎదుర్కొనవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.స్టార్‌లింక్ భారతదేశంలో సేవలను ప్రారంభించడానికి ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ (ఇన్-స్పేస్) నుంచి తుది అనుమతి, స్పెక్ట్రమ్ కేటాయింపు అవసరం. 2022లో, స్టార్‌లింక్ అనుమతులు లేకుండా ప్రీ-ఆర్డర్‌లను స్వీకరించడంతో ప్రభుత్వం దానిని నిలిపివేసింది. ఇటీవల, మణిపూర్ వంటి ప్రాంతాల్లో స్టార్‌లింక్ పరికరాలను అక్రమంగా ఉపయోగించడంతో భద్రతా ఆందోళనలు తలెత్తాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు స్టార్‌లింక్ భారత ప్రభుత్వం యొక్క భద్రతా నిబంధనలను అంగీకరించింది.భారతదేశంలో భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో వంటి ప్రముఖ టెలికాం సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యాలు స్టార్‌లింక్ సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడతాయి. అయితే, భారతీ ఎంటర్‌ప్రైజెస్ మద్దతుగల యూటెల్‌సాట్ వన్‌వెబ్, జియో-ఎస్ఈఎస్ జాయింట్ వెంచర్ వంటి పోటీదారులు కూడా మార్కెట్‌లో ఉన్నారు. అమెజాన్ ప్రాజెక్ట్ కైపర్ కూడా భారతదేశంలో సేవలను ప్రారంభించేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసింది.స్టార్‌లింక్ సేవలు భారతదేశంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరచవచ్చు, ఇది డిజిటల్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది. అయితే, ఎక్కువ హార్డ్‌వేర్ ఖర్చు, సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోలిస్తే అధిక నెలవారీ ఛార్జీలు సామాన్య వినియోగదారులకు అడ్డంకిగా ఉండవచ్చు. స్టార్‌లింక్ భారతదేశం కోసం ప్రత్యేక ధరల వ్యూహాన్ని రూపొందించాల్సి ఉంటుంది, తద్వారా ఇది ధర-సున్నితమైన మార్కెట్‌లో పోటీపడగలదు.

# తెలంగాణలో లేఖల లొల్లి...

హైదరాబాద్, మే 29, తెలంగాణలో లేఖల రాజకీయం నడుస్తోంది. సాధారణంగా అధికార పార్టీలో ఉన్న నేతలకు ప్రతిపక్ష నేతలు బహిరంగ లేఖలు రాస్తుంటారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రతిపక్ష పార్టీలు ఓపెన్ లెటర్స్ రాయడం మీడియా హైలెట్ అవడం కామన్. కానీ తెలంగాణలో ఇప్పుడు నయా ట్రెండ్ నడుస్తోంది.సొంత పార్టీ నేతలే ఆయా పార్టీల అధినేతలకు లేఖలు రాస్తున్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ అనే తేడా లేకుండా అన్ని పార్టీల నేతలు వారి పార్టీలో ఉన్న సుప్రీం నేతలకు లేఖాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ లేఖల్లో విమర్శల కంటే ఎక్కువగా ఆవేదన, తమకు జరుగుతోన్న అన్యాయంపైనే గళమెత్తున్నారు నేతలు. తమ తమ పార్టీల్లో లోటుపాట్లు, క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ అగ్రనేతలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు లేఖలు రాస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ తెలంగాణలో పాలిటిక్స్‌లో కాక రాజేసింది. డియర్ డాడీ అని సంభాషిస్తూ పార్టీలో జరుగుతున్న విషయాలను అంశాల వారిగా కేసీఆర్‌కు వివరిస్తూ లేఖ రాశారు కవిత. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో తాను గుర్తించిన విషయాలను పాజిటివ్, నెగెటివ్‌గా క్యాటగరైజ్ చేసి మరీ కేసీఆర్‌కు లేఖ రాశారామె. పార్టీలో లోటుపాట్లు, క్యాడర్ చర్చించుకుంటున్న అంశాలను కవిత తన లేఖ ద్వారా కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ లేఖ ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.కాంగ్రెస్ నేతలు సైతం ఏఐసీసీ పెద్దలకు తరచూ లేఖలు రాస్తుంటారు. ముఖ్యంగా పార్టీ చీఫ్ ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు రాష్ట్ర నేతలు లెటర్లు రాయడం కామనే. లేటెస్ట్‌గా పార్టీ పెద్దలకు తెలంగాణ నుంచి పలువురు నేతలు లేఖలు రాశారట. సీఎం, పీసీసీ చీఫ్‌లను పదే పదే ఢిల్లీకి పిలవడంపై తెలంగాణ కాంగ్రెస్ నేతల అసహనం వ్యక్తం చేస్తూ ఢిల్లీ పెద్దలకు లేసినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ తీసుకునే నిర్ణయాలు ఆలస్యమైతే పార్టీ ఎలా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారట.రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్, ప్రియాంక గాంధీ, మీనాక్షీ నటరాజన్‌లకు తెలంగాణకి సంబంధించిన పలు అంశాలను లేఖ రూపంలో రాస్తూ మెయిల్ చేసినట్లు పలువురు తెలంగాణ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పార్టీ ఆలస్యంగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ నేతలు, ఆశావాహులు నిరాశకు గురవుతున్నారని..ఇప్పటిదాకా పదులసార్లు తెలంగాణ నేతలను ఢిల్లీకి పిలిచి మంత్రివర్గాన్ని విస్తరించకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ లేఖ రాశారట.పార్టీ కమిటీలను ఆలస్యం చేస్తే గ్రేటర్, స్థానిక ఎన్నికలపై ఎఫెక్ట్ పడుతుందని, ప్రభుత్వం ఏర్పాటై 17 నెలలు దాటినా కార్పొరేషన్ ఛైర్మన్లను ప్రకటించకపోవడం పట్ల కూడా లేఖలో అసంతృప్తి వెళ్లగక్కారట. ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లోనే కార్పొరేషన్, నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే ఇప్పటికి చాలామందికి అవకాశం వచ్చేదని లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా రాష్ట్ర బీజేపీ నేతలు తరచూ లేఖలు రాస్తుంటారు. కాకపోతే బీజేపీ నేతలు రాసే లేఖలు బయటికి రావు. అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఒకరి మీద మరొకరు అధిష్టానంకు ఇంటర్నల్‌గా లేఖలు రాసిన సందర్భాలు ఉన్నాయ్.అంతేకాదు ఆయనకు ప్రెసిడెంట్ పోస్ట్ ఇస్తే ఈ నష్టమని..ఈయనకు పదవి కోసం ఆ నష్టమని..అన్నీ లేఖల్లోనే వివరించారట కమలం లీడర్లు. రాజాసింగ్ లాంటి నేతలైతే తాను పార్టీ హైకమాండ్‌కు చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలోనే పెడుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో అన్ని ప్రధాన పార్టీలలో లేఖాస్త్రం ట్రెండింగ్‌లో ఉంది.

# కారుకు కీ దొరికేనా

హైదరాబాద్, మే 29, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రస్తుతం బీఆర్ఎస్ లో కీలక నేతగా మారారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మించి హరీశ్ దూసుకుపోతున్నారు. ప్రతి అంశంలో హరీశ్ ముందుంటున్నారు. హరీశ్ జిల్లాల పర్యటనకు వెళుతున్నప్పుడు వచ్చే రెస్పాన్స్ మామూలుగా ఉండటం లేదు.అదే ఇప్పుడు గులాబీ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. వరసగా అనేక జిల్లాల్లో ఆయన పర్యటించి వచ్చారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా హరీశ్‌రావు నాయకత్వంపై గులాబీ పార్టీ క్యాడర్‌లో నమ్మకం పెరుగుతుంది. పార్టీ ఓటమి చెందినా ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా కార్యకర్తలకు అండగా ఉండే మాస్ లీడర్ గా హరీశ్ రావు గుర్తింపు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెచ్చుకున్నట్లుంది. ట్రబుల్ షూటర్ గా కూడా మారారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయన కేవలం మంత్రిగానే ఉన్నారు. అప్పుడు పాలన అంతా కేసీఆర్, కేటీఆర్ చేతుల్లోనే నడిచేది. ఇక ఎన్నికల సమయంలో టిక్కెట్లను ఖరారు చేసే సమయంలో కూడా మామ కేసీఆర్ మేనల్లుడు హరీశ్ రావు ప్రతిపాదనలను పెద్దగా పట్టించుకోలేదన్నారు. అంతా కేసీఆర్, కేటీఆర్ ఇష్టారాజ్యంగానే టిక్కెట్ల కేటాయింపు జరిగింది. ఇక రాజ్యసభ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలోనూ హరీశ్‌రావు జోక్యం అనేది ఏమాత్రం తొమ్మిదేళ్ల పాటు జరగలేదు. దీంతో హరీశ్‌రావు తనకు అత్యంత సన్నిహితులు, అనుచరులకు కూడా ఆయన నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయారంటారు.ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ను నియమించినప్పుడు కూడా హరీశ్‌రావు ఒకింత అసంతృప్తికి గురయ్యారని చెబుతారు. అందుకే కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లి మరీ కలసి బావతో మాట్లాడి వచ్చారని చెబుతారు. హరీశ్‌రావు గులాబీ పార్టీకి పెద్ద ఎస్సెట్. అందులో ఏమాత్రం సందేహం లేదు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి మామ కేసీఆర్ వెన్నంటి ఉంటూ ఆయన చెప్పిన పని చేస్తూ వచ్చిన హరీశ్ రావు తర్వాత మంత్రివర్గంలో చేరినా పెద్దగా పాలనలో జోక్యం లేకుండా చేశారన్న ఆరోపణలున్నాయి. అలాగే పార్టీపై ఆయనకు పట్టు పెంచే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ లో ఆయనకు కీలక పదవి ఏమీ లభించకపోవడమే ఇందుకు కారణం. కానీ హరీశ్‌రావు కేసీఆర్ నాయకత్వాన్ని ఎన్నడూ వ్యతిరేకించలేదు. అధికారం కోల్పోయిన తర్వాత హరీశ్‌రావు మరింతగా పాపులర్ అవుతున్నారు. తాజాగా కవిత ఎపిసోడ్ తర్వాత హరీశ్ రావుకు మరింతగా పార్టీ అధినాయకత్వంలో నమ్మకం పెరిగింది. దాదాపు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లి హరీశ్ రావు సమావేశమవుతున్నారు.

# వర్షాలతో రైతులు ఆగమాగం...

నిజామాబాద్, మే 29, వారం రోజులు గా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రైతన్నలు తీవ్ర నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన తర్వాత రోడ్ సైడ్ కు ఆరబోసేందుకు వంచదా వారం రోజుల నుంచి వర్షం వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని వరి సంచులు నింపి ఉంచిన తర్వాత కాంటాక్ట్ చేయకపోవడం వల్ల కూడా కుప్పలుగా రోడ్‌సైడ్‌కే ఉన్నాయని వాపోతు న్నారు. మరికొన్ని వరి గొప్పలు తడిసిపోయి ముద్దాయ్యయని చెబుతున్నారు. ఒక రోజు కూడా గ్యాప్ లేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు తీవ్ర నష్టపోతున్నామని పేర్కొంటున్నారు.తడిసిపోయిన వారి మొక్కజొన్న పంటలు కొనుగోలు కేంద్రాల్లో కొంటారా లేదా అని సమస్య కూడా వెంటాడుతుందని చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. కొన్నిసార్లు మైయ్చర్ లేదని మరి కొన్నిసార్లు సంచులు దొరకడం లేదంటూ సాకులు చెబుతున్నారని అంటున్నారు.వారం రోజులు కురిసిన వర్షంతో పంటలు మొత్తం పరిస్థితులు ఘోరంగా తయారయ్యాయని వాపోతున్నారు. దీంతో రైతులు ఏమి చేయని దిక్కుతోచని పరిస్థితిలో లబోదిబో అంటూ వరుణుడు కరుణించాలని వారు ఆకాశం వైపు చూస్తున్నారు

# ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్న మల్ రెడ్డి

హైదరాబాద్, మే 29   రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆశావావుల్లో మళ్ళీ కదలిక మొదలైంది. రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ పై గత మూడు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ మంతనాలు జరిపారు.సామాజిక సమీకరణాలు జిల్లాల వారీగా మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యే వివరాలను అధిష్టానం ఇప్పటికే సేకరించింది. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ,రెడ్డి సామాజిక వర్గాల వారిగా మంత్రి పదవులు ఆశిస్తున్న వారి జాబితాను సైతం రూపొందించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన అనంతరం మంత్రి వర్గ విస్తరణలో మొదలు తన పేరు తప్పకుండా ఉంటుందని ఎంతో ధీమా పెట్టుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి విషయంలో ఆదిలోనే ఆయనకు చుక్కెదురైంది. మొదటిసారి మంత్రివర్గ విస్తరణలో  దక్కని మంత్రి పదవి....రెండోసారి మంత్రివర్గ విస్తరణలో ఎలాగైనా చోటు  దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.గత ఏడాది న్నర నుంచి ఆయన మంత్రి పదవి దక్కించుకునేందుకు లాబీయింగ్ సాగిస్తూనే ఉన్నారు. మంత్రి పదవి కోసం తొక్కని గడపలేదు...కలవని మనిషంటూ లేదు.మంత్రి పదవి పైరవీలో తలమునకలైయినా మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో తక్కువ ఢిల్లీలో ఎక్కువ అంటూ ఆయనపై నియోజకవర్గ  ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం సెటైర్లు వేయడం నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా ఈ అంశం మారింది.దీంతో ఆయన మంత్రి పదవి పై ఆయన ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నాడు దీన్నిబట్టే అర్థమవుతుంది.మంత్రివర్గ విస్తరణ బెర్త్ లో  చోటు దక్కించుకునేందుకు ఏ అవకాశం ఉన్న వదలడం లేదు... గల్లి నుంచి మొదలుకొని అగ్రరాజ్యం వరకు తనకున్న పలుకుబడిని వినియోగించుకొని పట్టువదలని విక్రమార్కుడిలా పూర్తి లాబింగ్ నడిపిస్తున్నాడు.మంత్రివర్గ విస్తరణలో రంగారెడ్డి జిల్లాకు కేటాయింపు విషయంలో అధిష్టానం ఏమి ఆలోచన చేస్తుందో పార్టీ నేతలకు ఎవరికి అంతుచిక్కడం లేదు. జిల్లాలో పార్టీ నేతలు కార్యకర్తలు పార్టీ అధిష్టాన నిర్ణయం పై కొంత అసంతృప్తి రగులుతుంది పదవుల పంపకాల్లో పూర్తిగా అన్యాయం జరిగిందని సమయం సందర్భం వచ్చినప్పుడు అల్లా తన మనసులోని మాటను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి తో పాటు పార్టీ జిల్లా నేతలు బహిరంగనే విమర్శలు గుప్పిస్తున్నారు.ఇటీవల శంషాబాద్ లో జరిగిన జిల్లా ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైతం మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలంటూ ఏకవాక్యంగా పార్టీ నేతలు తీర్మానం చేసిన కాపీని పార్టీ అధిష్టానానికి సైతం పంపారు తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ప్రపంచ స్థాయిలో ప్రభుత్వం చేపడుతున్న పూర్తి సిటి తమ జిల్లాలోనే ఉందని తమ జిల్లాకు మంత్రివర్గ విస్తరణలో ప్రాథమిత్యం లేకపోతే ఎలా అంటూ వారు పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నించినట్లు సమాచారం రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనా అంటూ కరాకండిగా నేతలు ఒకే మాటగా చెబుతున్నారు. మంత్రి వర్గ విస్తరణలో  తనకు అవకాశం దక్కకపోతే ఎమ్మెల్యే పదవికి సైతం తాను రాజీనామా కు సిద్ధమంటూ ఆయన బెదిరింపులు సైతం దిగారు. ఒకవేళ తనకు మంత్రి పదవి ఇచ్చేందుకు సామాజిక సమీకర ణే అడ్డుగా మారితే తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన ప్లేసులో బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటానంటూ అతనికి మంత్రి పదవి కేటాయించా లని సైతం ఆయన బహిరంగంగా డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేసిన ఈ కామెంట్ జిల్లాలో ఇది హాట్ టాపిక్  చర్చ నియాంశంగా మారింది. మరోపక్క  పార్టీ సీనియర్ నేత జానారెడ్డిని సైతం రంగంలోకి దింపి రంగారెడ్డి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలంటూ అధిష్టానా నికి సైతం లేఖను మద్దతుగా పంపించేలా చేశారు. మంత్రివర్గ విస్తరణలో అధిష్టానం మళ్లీ  కదలిక మొదలు కావడంతో గత వారం రోజులుగా మల్రెడ్డి రంగారెడ్డి ఢిల్లీలోనే మకాం వేశారు. తన అంచర వర్గం ని ఢిల్లీకి రప్పించుకొని మంతనాలు సాగిస్తున్నాడు.అధిష్టానం తీసుకునే నిర్ణయాల వల్ల తమ భవిష్యత్తు కార్యాచరణ గురించి వారితో చర్చిస్తున్నట్లు సమాచారం దీంతో మల్రెడ్డి రంగారెడ్డి వ్యవహారం అధిష్టానం కు కొంత తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది. వాస్తవానికి సర్పం స్థాయి నుంచి ఎదిగిన సీనియర్ నేత  మల్రెడ్డి రంగారెడ్డి జిల్లా పరంగా చూస్తే మంత్రివర్గంలో ఆయనకు ఖచ్చితంగా అవకాశం కల్పించాల్సి ఉంది.  కానీ పార్టీ అధిష్టానం మాత్రం ఏమీ ఆలోచన చేస్తుందో ఎవరికి అంతు పట్టడం లేదు.రంగారెడ్డి జిల్లాలో ఎన్ని నియోజకవర్గాలు ఉంటే ఇబ్రహీంపట్నం,షాద్నగర్, కల్వకుర్తి నియోజకవర్గం సింహభాగం( ఆమనగల్, కడ్తాల, తలకొండపల్లి,మాడుగుల ) కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ నుంచి గెలుపొందగా.... ఎల్బీనగర్ నుంచి సుధీర్ రెడ్డి మహేశ్వరం నుంచి సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నుంచి ప్రకాష్ గౌడ్ చేవెళ్ల నుంచి కాలే యాదయ్య శేర్లింగంపల్లి నుంచి అరికెపూడి గాంధీ లు టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. అయితే  మారిన రాజకీయ పరిణామాల కారణంగా వారంతా ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మంత్రివర్గ విస్తరణ విషయంలో అధిష్టానం జాబితాపై కొలికి వచ్చినట్లు సమాచారం. అయితే రెడ్డి సామాజిక వర్గం విషయంలోనే అధిష్టానం ఎటు తేల్చుకోలేకపోతున్నట్టు పార్టీ పెద్దలు చెప్తున్నారు. పార్టీ సీనియర్ నేత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుంచి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మధ్య మంత్రివర్గ విషయంలో బిగ్ ఫైట్ నడుస్తుంది ఆది నుంచి మంత్రి పదవిని దక్కించుకునేందుకు ఇరువురు నేతలు సైతం విశ్వ ప్రయత్నాలు సైతం చేస్తూ వస్తున్నారు.బహిరంగల వేదికల మీదనే మంత్రి పదల గురించి వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం పార్టీలో ఆ టాపిక్ గా మారింది.... అధిష్టానం మాత్రం రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించి మల్రెడ్డి రంగారెడ్డికి డిప్యూటీ స్పీకర్ పోస్టు ఇవ్వాలని కొంత ఇంటు ఇచ్చినట్లు తెలుస్తుంది.. తనకు డిప్యూటీ స్పీకర్ పోస్ట్ వద్దు అంటూ తన అనుచరు వర్గం వద్ద మల్రెడ్డి రంగారెడ్డి కొంత అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం.

# మంత్రులకు డిన్నర్ పార్టీ...

హైదరాబాద్, మే 29, తెలంగాణ కేబినెట్ విస్తరణ మళ్లీ ముహూర్తం వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మరో ఆసక్తికర పరిణామం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరికి తన ఇంట్లో డిన్నర్ పార్టీ ఇవ్వడంతో మళ్లీ కేబినెట్ అంశం తెరపైకొచ్చింది.సీఎం పిలుపుతో మంత్రివర్గం కదిలింది..! మా ఇంటికొచ్చి విందు ఆరగించి పోండి అన్న ఆహ్వానంతో దాదాపుగా మంత్రివర్గం మొత్తం సీఎం ఇంట్లో వాలిపోయింది. ముఖ్యమంత్రి ఇచ్చిన విందును ఆరగించింది..! అంతా ఓకే కానీ.. ఇప్పుడే ఈ డిన్నర్ ఎందుకు..? సీఎం ఢిల్లీ వెళ్లనుండటంతో సడెన్‌గా ఈ విందు ఏర్పాటేంటి..? విందు పేరుతో మంత్రులంతా ఏం చర్చించారు..? సీఎం వాళ్లకు ఏం చెప్పారు..? ఇప్పుడీ అంశాలే ఆసక్తిని పెంచుతున్నాయి. కేబినెట్ బెర్త్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న నేతల్లో మరింత ఉత్కంఠ రేపుతున్నాయి.మొన్ననే మంత్రివర్గ విస్తరణ దాదాపుగా పూర్తైందని.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ప్రకటన వాయిదా పడిందని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. ఖర్గే ఈనెల 30న అంటే రేపు ఢిల్లీలో ల్యాండ్ అవుతారు. అలాగే ఇట్నుంచి సీఎం రేవంత్ రెడ్డి కూడా రేపే హస్తినకు వెళ్తారు. దీంతో ఇన్నాళ్ల నిరీక్షణకు రేపు ఎండ్ కార్డ్ పడబోతోందన్న ప్రచారం గట్టిగా నడుస్తోంది. ఆ కేబినెట్ విస్తరణ ఊహాగానాల నేపథ్యంలోనే ఈ ప్రైవేట్ డిన్నర్‌పై తెలంగాణ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. విస్తరణకు ముందు సీఎం ఆనవాయితీగా ఇస్తున్న డిన్నర్ అంటూ కూడా బయట టాక్ వినిపిస్తోంది.నేను మంత్రినవుతా.. నేను మంత్రినవుతా ఇప్పటికే ఎంతోమంది బడా నేతలు ఉవ్విళ్లూరుతున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎన్నో ప్రయత్నాలు చేశారు. మంత్రిపదవి కోసం పార్టీకే అల్టిమేటం జారీ చేసిన నేతలూ ఉన్నారు. వాళ్లంతా ఈ డిన్నర్ మీటింగ్‌ని ఆసక్తిగా తిలకించారు. మంత్రివర్గ విస్తరణపైనే మాట్లాడారంటూ చర్చించుకుంటున్నారు. ఆ లిస్ట్‌లో తమ పేరు ఉందో లేదోనన్న టెన్షన్‌లో పడ్డారు నేతలు. మొత్తంగా.. సీఎం డిన్నర్ పార్టీపై ఓవైపు ఆసక్తి.. మరోవైపు నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

# కవిత పార్టీ లెక్కంటో..

నిజామాబాద్, మే 29,  ఇప్పటి సోషల్ మీడియా కాలంలో నిజాలు ఎవరికీ అక్కరలేదు. ప్రచారంలో ఉంటే సరిపోతుంది. అది నిజమా? అబద్దమా? అనేది తర్వాత సంగతి.. కాకపోతే కాస్తలో పొగ వస్తే చాలు మంట పెట్టడానికి చాలామంది ఉంటారు. పార్లమెంట్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత ఓడిపోయారు అనేది వాస్తవం. ఆ తర్వాత కుమార్తెకు గులాబీ సుప్రీం ఎమ్మెల్సీ స్థానాన్ని కట్టబెట్టారు అనేది కూడా నిజమే. కానీ ఎప్పుడైతే పార్టీలో ఆమె ప్రభావం తగ్గిందో అప్పటినుంచి ఏదో జరిగిపోతోంది అన్నట్టుగా వార్తలు రావడం మొదలైంది. కాకపోతే ఎప్పటికప్పుడు వీటికి గులాబీ బాస్ చెక్ పెట్టుకుంటూ వస్తున్నారు. హరీష్ రావు పార్టీకి దూరంగా ఉన్నారని.. పార్టీ నుంచి



వెళ్ళిపోతున్నారని.. కొద్దిరోజులు ప్రచారం జరిగింది. ఆ తర్వాత గులాబీ సుప్రీం దగ్గర నుంచి పిలుపు రావడంతో ఒకసారి గా ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పడింది. మళ్లీ కొద్ది రోజుల తర్వాత కల్వకుంట్ల తారక రామారావు కాబోయే ముఖ్యమంత్రి అని.. మరికొద్ది రోజుల్లోనే పట్టాభిషేకమని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత అది కూడా ఆ వాస్తవమని తేలిపోయింది. ఇక ఇప్పుడు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీకి సంబంధించి రోజుకో తీరుగా వార్తలు వస్తున్నాయి.గులాబీ సుప్రీంకు కల్వకుంట్ల కవిత లేఖలు రాశారు అనేది వాస్తవం. అందులో కొన్ని విషయాలను ప్రస్తావించారనేది కూడా నిజం. కాకపోతే ఈ లేఖల వ్యవహారం గతంలో ఎప్పుడు బయటికి రాలేదు. అంతర్గత వ్యవహారం బయటికి రావడం.. కల్వకుంట్ల కవిత తన తండ్రిని దేవుడిగా.. చుట్టూ ఉన్నవారిని దయ్యాలుగా అభివర్ణించడం కాస్త చర్చకి దారి తీసింది. మరుసటి రోజు ఆమె సోదరుడు.. కారు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి హోదాలో విలేకరుల సమావేశం నిర్వహించడం.. పార్టీలోని అంతగత విషయాలు బయటకు చెప్పడం కరెక్ట్ కాదని హెచ్చరించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇక ఈ పరిణామాలకు తగ్గట్టుగానే రకరకాల వార్తలను కొన్ని పత్రికలు రాయటం.. సోషల్ మీడియాలో కొన్ని యుూట్యూబ్ ఛానల్స్ రకరకాల ప్రచారం చేయడంతో తెలంగాణ రాజకీయాలలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కవిత సొంత పార్టీ ఏర్పాటు సంబంధించిన విషయం కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తోంది. దీంతో అసలు విషయాలు పక్కదారి పడుతున్నాయి. కవిత ఇంటికి పార్టీ ఎంపీ ఒకరు వెళ్ళటం.. తన తండ్రి దూతగా అతడు కల్వకుంట్ల కవితతో చర్చలు జరపడం.. వంటి పరిణామల తర్వాత కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేయబోరని.. తండ్రి చాటున రాజకీయాలు చేస్తారని ఓ వర్గం మీడియా రాసింది..  ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మరో బాంబులాంటి వార్త తెలుగు మీడియాలో సంచలనం సృష్టించింది. అయితే దీనిని కవిత ఖండించారు. అయితే ఇలాంటి వార్తలు లీకులు ఇస్తే తప్ప రాసే అవకాశం లేదని.. ఇలానే లీకులు ఇచ్చుకుంటూ పోతే రాజకీయ మనగడే ప్రమాదంలో పడుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు..

# ఈ నెల్లో 3 నెలల రేషన్

వరంగల్, మే 29, పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీనెల రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నాయి. తెలంగాణలో రెండు నెలలుగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో చాలా మంది బియ్యం తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ తరుణంలో కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది.వర్షాకాలంలో ఆహార ధాన్యాల సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జూన్ నెల 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.రేషన్ పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించేందుకు బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. ప్రతీనెల కోటాకు వేర్వేరుగా బయోమెట్రిక్ ద్వారా గుర్తింపు చేయాలని ఆదేశించింది. ఈ విధానం ద్వారా రేషన్ లబ్ధిదారుల గుర్తింపు ఖచ్చితంగా జరుగుతుంది, దుర్వినియోగాన్ని నివారించవచ్చు. అధికారులు రేషన్ దుకాణాల్లో సరైన నిల్వలు, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేయాలని సూచనలు వచ్చాయి.వర్షాకాలంలో రవాణా, నిల్వ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గతంలో వర్షాల కారణంగా రేషన్ సరఫరాలో జాప్యం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, మూడు నెలల రేషన్‌ను ఒకేసారి అందించడం ద్వారా లబ్ధిదారులకు ఆహార భద్రతను నిర్ధారించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో 2024లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో, ఈ నిర్ణయం సమయోచితమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డు దారులు ఉన్నారు, వీరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందించబడుతుంది. ఈ కొత్త నిర్ణయం ద్వారా ఒక్కో లబ్ధిదారుకు 18 కిలోల బియ్యం మూడు నెలల కోసం ఒకేసారి అందుబాటులో ఉంటుంది. రాష్ట్రంలో 35,000 రేషన్ దుకాణాలు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. గతంలో ఇలాంటి ఒకేసారి పంపిణీ కోవిడ్?19 సంక్షోభ సమయంలో చేపట్టబడింది, అది విజయవంతంగా అమలైంది.నిల్వ సమస్యలు: మూడు నెలల రేషన్‌ను ఒకేసారి నిల్వ చేయడానికి రేషన్ దుకాణాల వద్ద తగిన గిడ్డంగులు, సౌకర్యాలు అవసరం. ప్రభుత్వం ఈ దిశగా అధికారులను ఆదేశించింది.రవాణా సమస్యలను అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమన్వయ వ్యవస్థను బలోపేతం చేయాలి.అవగాహన: లబ్ధిదారులకు ఈ కొత్త విధానం గురించి సమాచారం అందించేందుకు ాటూ, స్థానిక మీడియా, గ్రామ సభల ద్వారా ప్రచారం చేయాలి.ఈ నిర్ణయం వర్షాకాలంలో ఆహార భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బయోమెట్రిక్ ధ్రువీకరణ విధానం దుర్వినియోగాన్ని తగ్గించి, సమర్థవంతమైన పంపిణీని సాధ్యం చేస్తుంది. అయితే, రేషన్ దుకాణాల వద్ద సరైన నిల్వ సౌకర్యాలు, రవాణా వ్యవస్థలు లేకపోతే ఈ కార్యక్రమం అమలులో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర ప్రణాళిక, అధికారులతో సమన్వయం చేయాలి. గత కోవిడ్ సమయంలో ఇలాంటి విధానం విజయవంతం కావడం ఈ కార్యక్రమం సాఫల్యానికి సానుకూల సంకేతం.ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి, లబ్ధిదారుల శ్రేయస్సు పట్ల దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అదే సమయంలో ఆహార సరఫరా వ్యవస్థలో సాంకేతికత వినియోగాన్ని బలోపేతం చేస్తుంది.

# ద్రవిడ రాజకీయాల్లో కొత్త కూటమి

చెన్నై, మే 29, తమిళనాడు రాజకీయాలంటే గుర్తుకు వచ్చేది రెండే రెండు పార్టీలు. అవి డీఎంకే, ఏఐడీఎంకే ఆరెండు పార్టీల అధిపత్యమే దశాబ్దాలుగా కొనసాగుతోంది. మరో పార్టీ పుట్టినా?దానికంత స్కోపు.. స్పేసు.. ఇవ్వడంలేదీ రెండు పార్టీలు. అంతలా తమిళుల నరనరాన ఇంకిపోయాయా రెండు పార్టీలు. అయితే 2026లో సరికొత్త రాజకీయం చోటు చేసుకోబోతోందన్న చర్చ తమిళనాడులో జోరుగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లోటీడీపీ, బీజేపీ, జనసేన జట్టు కట్టి వైసీపీని ఓడించాయి. ఇప్పుడు తమిళనాడులో కూడా ఈతరహా కూటమికి రంగం సిద్ధమవుతోందన్న సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ, ఏఐడీఎంకే2026 ఎన్నికల కోసం కూటమి కట్టాయి. అయితే హీరో విజయ్ పార్టీ టీవీకే కూడా తమ కూటమిలోకి రానుంద నేతలు సంకేతాల ఇచ్చారు. ఎందుకంటే రెండు పార్టీలూ  అధికారాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో సాగుతున్నవే కాబట్టి జట్టు కట్టినా ఆశ్చర్యంలేదన్నది విశ్లేషకుల మాట.అయితే ఏపీలో కూటమి విజయానికి సామాజిక సమీకరణలు కీలక పాత్ర పోషించాయి. తమిళనాడులోనూ సామాజిక సమీకరణలే కీరోల్ పోషిస్తాయి. వన్నియార్, తేవర్, ముక్కులతోర్, దళిత వర్గాలు రాజకీయంగా కీలకపాత్ర పోషిస్తున్నాయి.ఏఐడీఎంకే తేవర్, ముక్కులతోర్ వర్గాల్లో బలంగా ఉంది. విజయ్‌పార్టీ యువ ఓటర్లు, దళిత వర్గాలను ఆకర్షిస్తోంది. బీజేపీ పట్టణ మధ్యతరగతి ఓట్లపై ఆధారపడుతోంది. ఈ మూడు పార్టీలు జట్టుకడితే సామాజిక వర్గాల ఓట్లను సమీకరించి  ఓటు బ్యాంకును చీల్చవచ్చు.2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఏఐడీఎంకే విడివిడిగా పోటీ చేసిన 20 నియోజకవర్గాల్లో రెండు పార్టీల ఓటు షేర్ కలిపితే గణనీయమైన ప్రభావం చూపిస్తోంది. అయితే, విజయ్ పార్టీకి కమలం పార్టీపై వ్యతిరేకతతో ఉంది. మరి ఈ పరిస్థితుల్లో జట్టు కట్టే అవకాశం ఉందా అన్న చర్చ కూడా వస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లోబీజేపీ, ఏఐడీఎంకే కూటమి 2026 ఎన్నికల కోసం బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించడం ఖాయం. ఈశక్తి విజయ్ పార్టీ తోడైతేను సులభంగా ఓడించవచ్చని ఏఐడీఎంకే నేతలు భావిస్తున్నారు.ఇప్పటికే బీజేపీ, ఏఐడీఎంకే నేతలు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. అయితే బలం సంక్షేమ పథకాలు. ప్రస్తుతం ఆపార్టీ మహిళలకు నెలవారీ ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలతో ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. అయితే ఏపీలో వైసీపీపై వ్యతిరేకతతో కూటమి విజయం సాధించినట్లు, తమిళనాడులోనూ ప్రతిపక్ష ఓట్లను ఏకం చేసి విజయం సాధించాలని ఏఐడీఎంకే యోచిస్తోంది. కానీ ఇంతవరకు విజయ్ పార్టీ నుంచి అలాంటి సంకేతాలు అయితే రాలేదు. పైగా తమిళనాడులో డీఎంకేకు– టీవీకే పార్టీల మధ్యే పోటీ అని విజయ్ ఇదివరకే ప్రకటించారు. మరి ఈ పరిస్థితుల్లో కూటమి సాధ్యమా.. అన్న చర్చ జరుగుతోంది.తమిళనాడులో ఏపీ తరహా కూటమి ఏర్పాటు అవకాశాలు ఉన్నా.. విజయం సామాజిక రాజకీయ డైనమిక్స్, పార్టీల సమన్వయంపై ఆధారపడి ఉంటుంది. బీజేపీ, ఏఐడీఎంకే కూటమి ఖరారైనప్పటికీ, చేరిక ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. అయితే కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తే.. డీఎంకే ఓడిపోయే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. ద్రవిడ పార్టీగా డీఎంకేపై ప్రజల్లో ఉన్న క్రేజు, అలాగే సంక్షేమ పథకాలు ఆపార్టీని మరోసారి అధికారంలోకి తెస్తాయన్న విశ్లేషణలూ వస్తున్నాయి. పైగా విజయ్ పార్టీ సింగిల్‌గానే రాణిస్తామన్న దీమాతో ఉంది. మరోవైపు బీజేపీ, ఏఐడీఎంకే మధ్య గత ఎన్నికల నుంచి కొనసాగుతున్న విభేదాలు కూడా సవాళ్లుగా నిలుస్తాయి. మరి చూడాలి.. విభేదాలు పక్కనపెట్టి గెలుపుకోసం బీజేపీ, ఏఐడీఎంకే పార్టీలు టీవీకేను తమవైపు తిప్పుకుంటాయా..లేదా అన్నది..!

# కవిత పార్టీ...ఎవరికి ప్లస్... ఎవరికి మైనస్

హైదరాబాద్, మే 29,  ఎప్పుడైతే గులాబీ సుప్రీమ్ ను ఉద్దేశించి కల్వకుంట్ల కవిత లేఖలు రాసిందో.. అప్పటినుంచి కారు పార్టీలో కుతకుతలు మొదలవుతున్నాయి. బయటికి పెద్దగా తెలియడం లేదు గాని.. లోపల మాత్రం ఊహించని పరిణామాలు  వీటన్నింటినీ గులాబీ శ్రేణులు అత్యంత సులభంగా కొట్టిపారేస్తున్నాయి కానీ.. అంతకుమించి అనేలాగా ఏదో విస్ఫోటనం జరుగుతోంది. మీడియాలో వస్తున్నట్టుగానే.. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టుగానే కవిత ఒకవేళ సొంతంగా పార్టీ పెడితే పరిస్థితి ఎలా ఉంటుంది? కెసిఆర్ కు అది ఎలాంటి ఇబ్బందికరంగా మారుతుంది? కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి లాభం చేకూర్చుతుంది? అనే ప్రశ్నలు తెలంగాణలో హాట్ హాట్ చర్చకు కారణం అవుతున్నాయి. ఒకవేళ కవిత కనక పార్టీ నుంచి వెళ్ళిపోతే.. ఢిల్లీ మద్యం కుంభకోణం ముద్ర ఆమె రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందికరంగా మారుతుందని కొందరు అంటున్నారు. అంతేకాదు కుటుంబ పార్టీ అనే ట్యాగ్ లైన్ కూడా దూరమవుతుందని.. పార్టీ ప్రయోజనాల కోసం కేసీఆర్ కుమార్తెను కూడా వదులుకున్నాడని.. బూస్ట్ పార్టీకి లభిస్తుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఒకవేళ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ ఢిల్లీ మద్యం కుంభకోణం తాలూకు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తే.. దానికి కెసిఆర్ కూడా సిద్ధంగా ఉండాల్సి ఉంటుంది. ఎందుకంటే కవిత పార్టీ నుంచి బయటికి వస్తే కచ్చితంగా కొన్ని నిజాలు బయటికి తెలుస్తాయి. అవి కేసీఆర్ ను ఏదో చేస్తాయని కాదు.. కాకపోతే ఇప్పటికే ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్న పార్టీని మరింత గందరగోళంలోకి నెడతాయి. అప్పుడు కెసిఆర్ కు మరింత ఇబ్బందులు ఎదురవుతాయి. ఇక కేటీఆర్ కు కనుక పార్టీ సర్వ పగ్గాలు అప్పగిస్తే.. అప్పుడు ఆయన నాయకత్వం నచ్చని మరో కీలక వ్యక్తి బయటికి వచ్చి.. కవితతో కలిసి తిరుగుజెండా ఎగరవేస్తే మాత్రం అప్పుడు మరింత డోలాయమానం పార్టీకి ఎదురవుతుంది. ఇవన్నీ కెసిఆర్ చూస్తూ ఉంటారా.. ఊరకనే ఉంటారా.. ఈ ప్రశ్నకు కాలమే సమాధానం చెప్పాలి. మనదేశంలో పీవీ నరసింహారావు వంటి వ్యక్తి కోర్టుకు హాజరయ్యారు. కమిషన్ ముందు నిలబడ్డారు. ఆ లెక్కలోకి వస్తే కేసీఆర్ కమిషన్ ఎదుట హాజరు కావడం పెద్ద విషయం కాదు. కాకపోతే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ఇష్యూ ను జనంలోకి ఎలా తీసుకుపోతాడు అనేది చాలా ముఖ్యం. ఇప్పటికే కాళేశ్వరం జలాలు లేకుండా యాసంగిలో రికార్డు స్థాయిలో వరి పంట పండించామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాళేశ్వరం అలా కుంగిపోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాంబులు వేసి ఉండొచ్చని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇన్ని పరిణామాల మధ్య భవిష్యత్తు కాలంలో బిజెపితో కనుక కారు పార్టీ సయోధ్య కుదుర్చుకుంటే.. అప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో కెసిఆర్ ముఖాముఖి పోరాడాల్సి ఉంటుంది..ఇన్ని పరిణామాలు జరుగుతుంటే గులాబీ నాయకులు సైలెంట్ గా ఉన్నారు. కొంతమంది సోషల్ మీడియా యాక్టివిస్టులు నిశ్శబ్దాన్ని ఆశ్రయిస్తున్నారు. ఎందుకంటే ఇటీవల కల్వకుంట్ల కవిత రాసిన లేఖల వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ఆడిస్తున్న డ్రామాగా వారు ఆరోపించారు. కానీ స్వయంగా ఆ లేఖలను తానే రాశానని కల్వకుంట్ల కవిత ఒప్పుకోవడంతో వారంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. దీనికి తోడు అధిష్టానం నుంచి కూడా ఆదేశాలు రావడంతో ఎవరూ ఎటువంటి మాటలు మాట్లాడటం లేదు. అంతటి కేటీఆర్ కూడా ఏదో పరోక్షంగా వ్యాఖ్యానించాడు గాని.. నేరుగా మాట్లాడటానికి.. నేరుగా విమర్శలు చేయడానికి సాహసించలేదు.  భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తు కాలంలో జరుగుతున్న మార్పులు ఎలాంటి ప్రభావం చూపిస్తోందో  మరి చూడాలి

# మిర్యాలగూడ పట్టణంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్

నల్గొండ,మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ జరిగింది. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు సరైన పత్రాలు లేని పలు వాహనాలు సీజ్ చేసారు.

# టీడీపీలో కోవర్టులు ఎవరు...

విజయవాడ, మే 29,టీడీపీ. అది కరుడుగట్టిన పసుపు కార్యకర్తల సమూహం. ఎన్టీఆర్ నుంచి ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్ వరకు అందరి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఉంటారు. అదంతా కరుడు గట్టిన బ్యాచ్. పవర్‌లో ఉన్నా లేకున్నా పార్టీ కోసమే పని చేసే వాళ్లుంటారు. అలాంటప్పుడు టీడీపీలో కోవర్టులు ఎవరు అన్నది హాట్ టాపిక్ అవుతోంది. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు చేసిన కామెంట్స్ పొలిటికల్ సెన్సేషన్ అవుతున్నాయి. టీడీపీలో వైసీపీ కోవర్టులు ఉన్నారన్న బాబు..తమతో ఉంటూ వాళ్ల శత్రువులను ఎలిమినేట్ చేస్తున్నారని ఫైరవుతున్నారు చంద్రబాబు. కోవర్టులను టీడీపీలోకి పంపి ఆ కోవర్టుల ద్వారా మీ ఎజెండా అమలు చేయాలనుకుంటే అది సాధ్యం కాదంటూ స్ట్రేయిట్ ఫార్మార్డ్‌గా వార్నింగ్ ఇచ్చారు.మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు చేసిన సంచలన వ్యాఖ్యలపై అటు టీడీపీలో, ఇటు వైసీపీలో చర్చనీయాంశం అయ్యాయి. ఎవరైనా పదవి కోసం వస్తారు. ఆస్తులు కాపాడుకోవడం వస్తారు. అధికార పార్టీలో ఉండాలన్న ఆశతో జంపింగ్ చేస్తారు. కానీ పగ కోసం పార్టీ మారడం కొత్త ట్రెండా అన్న డిస్కస్ జరుగుతోంది. చంద్రబాబు చెప్పింది కాస్త పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ మూవీలాగే అనిపించినా.. ఏపీలో ఇప్పుడేది సీన్ నడుస్తోందట. అందుకే కోవర్టుల విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గానే రియాక్ట్ అయ్యారని చర్చించుకుంటున్నారు తెలుగు తమ్ముళ్లు. రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని ఘటనలే చంద్రబాబు వ్యాఖ్యలకు కారణమట.ఒంగోలు, మాచర్లలలో జరిగిన హత్యలు కోవర్టుల ప్రమేయంతో జరిగాయని భావిస్తోందట టీడీపీ హైకమాండ్. వైసీపీ కుట్ర రాజకీయాల్లో భాగంగా కోవర్టులను టీడీపీలోకి పంపిస్తుందని అనుమానమంటున్నారు.

కొందరు వైసీపీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో తమ ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు.. ప్రభుత్వం మారగానే టీడీపీలోకి జంప్ అయ్యారని ఆలస్యంగా పసిగట్టారట. రాజకీయ రక్షణ కోసం టీడీపీలో చేరినట్లుగా నటిస్తూ పాతకక్షలు తీర్చుకోవడానికి..అధికార పార్టీగా ఉన్న టీడీపీని అస్త్రంగా వాడుకుంటున్నారనే సమాచారం చంద్రబాబుకు చేరిందంటున్నారు. పైగా టీడీపీ వర్గపోరుతో చంపుకుంటున్నారని వైసీపీ ప్రచారం చేస్తుండటం చంద్రబాబుకు ఆగ్రహం తెప్పించిందట.ఇంటర్నల్ రిపోర్ట్ ఆధారంగానే మహానాడు వేదికగా చంద్రబాబు అలా స్టేట్‌మెంట్ ఇచ్చారని..క్యాడర్‌ను కూడా అలర్ట్ చేశారని అంటున్నారు తెలుగు తమ్ముళ్లు. పల్నాడు జంట హత్యల ఘటన వెనుక వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందనేది టీడీపీ హైకమాండ్ అనుమానమట. పిన్నెల్లి మద్దతుతోనే గుండ్లపాడు హత్యలు జరిగాయని..అధికారం పోవడంతోనే పిన్నెల్లికి సన్నిహితంగా ఉన్న కొందరు వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించి..టీడీపీలో చేరి తమ నేతలను హతమార్చారని మండిపడుతున్నారు తెలుగు తమ్ముళ్లుఅయితే పొద్దుతిరుగుడు పువ్వులతో జాగ్రత్తగా ఉండాలంటూ వైసీసీని వీడి కూటమి పార్టీల్లోకి వస్తున్న నేతల గురించి ఈ మధ్య మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలకు పోలీసు అధికారులు సహకరిస్తున్నట్టు టీడీపీలో చర్చ జరుగుతోంది. పల్నాడు జిల్లా ఎస్పీ వ్యవహారశైలిపైనా టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు కోవర్టులకు సహకరిస్తున్నట్టు అనుమానిస్తున్నారు. ఫ్యాక్షన్ ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో కోవర్టు రాజకీయాలు ఎక్కువగా జరుగుతున్నట్టు టీడీపీ నేతలు చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు హత్య జరిగాయి. ఆ హత్యలు చేసుకుంది టీడీపీలోని రెండు వర్గాలేనని పోలీస్ అధికారులు ప్రెస్‌మీట్లు పెట్టి మరీ స్టేట్‌మెంట్లు ఇచ్చుకున్నారు. దీన్ని అస్త్రంగా మార్చుకుని..కూటమి ప్రభుత్వంలో లా ఆర్డర్ దెబ్బతిందని..టీడీపీ హత్యలను ప్రోత్సహిస్తుందని వాయిస్ రైజ్ చేస్తూ వచ్చింది వైసీపీ.అయితే హత్యల విషయంలో డిటేయిల్డ్ రిపోర్ట్ తెప్పిస్తే..హత్యకు పాల్పడ్డ వారంతా టీడీపీలో కొత్తగా చేరిన వారేనని గుర్తించారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాగానే.. టీడీపీ కండువా కప్పుకుని సేఫ్‌గా షెల్టర్ పొందడమే కాకుండా..టీడీపీలో ఉన్న తమ నేతలను వైసీపీ వలస నేతలు చంపారని ఆలస్యంగా గ్రహించారట. అందుకే చంద్రబాబు ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారని..కోవర్టుల విషయంలో పార్టీలో ఇంటర్నల్‌గా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రెడీ చేసిందట టీడీపీ హైకమాండ్.

# ఆపరేషన్ వైసీపీ స్టార్ట్...

విజయవాడ, మే 29, ఆపరేషన్ వైసీపీ.. అంటే.. వైసీపీని కాపాడుకునే ప్రయత్నం. ఆది నుంచి అన్ని విషయాల్లోనూ పార్టీని అన్ని విధాలా కాపాడుకునే ప్రయత్నం ప్రారంభమైందా? అంటే.. వైసీపీ వర్గాల నుంచి ఔననే సమాధానం వస్తోంది. మద్యం కుంభకోణం కేసు తీవ్రతరం కావడం.. ఇటీవల సీఎం చంద్రబాబు కూడా.. కేంద్రం చెవిలో వేయడం.. ముఖ్యంగాకేంద్ర హోం మంత్రి అమిత్ షా వంటివారు.. కూడా చంద్రబాబుకు ఈవిషయంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న చర్చ సాగుతుండడంతో జగన్ అలెర్టయ్యారన్న సంకేతాలు వస్తున్నాయి.ఒకవేళ ఆయన జైలుకు వెళ్లాల్సి వస్తే.. వెళ్లేందుకు సిద్ధమని ఆయనే స్వయంగా చెప్పారు. "రండి. విజ యవాడలోనే ఉన్నా.. జైలు కొత్తకాదు.. కేసులు కూడా కొత్తకాదు. రాజకీయాలలో ఉన్నప్పుడు వాటికి భయ పడతామా!" అని తేల్చి చెప్పారు. ఈ మాట ఆయన నోటి నుంచే వచ్చిందంటే.. 'విషయం' ఆయన వర కు చేరిందన్నది పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాదిరిగా ఆయన జైలుకు వెళ్తే... పార్టీని కాపాడేందుకు ఎవరూ లేరు. అమ్మ, చెల్లి కూడా రివర్స్ అయ్యారు.ఈ క్రమంలోనే ముందుగానే పార్టీ విషయంపై అప్రమత్తంగా ఉన్నట్టు తెలుస్తోంది. అదే.. ఆపరేషన్ వైసీపీ అంటున్నారు. పార్టీ పగ్గాలను ఒక 'కీలక వ్యక్తి'కి అప్పగించడంతోపాటు.. పార్టీ తరఫున ప్రచారం చేసేంద కు.. ప్రజల్లోకి వెళ్లేందుకు కూడా.. ఒక 'టీం'ను కూడా జగన్ రెడీచేసుకున్నట్టు సమాచారం. అంతేకాదు.. ఇప్పటికే ఆయనకు దూరమైన ఐప్యాక్‌ను కూడా చేరువ చేసుకుంటున్నట్టు తెలిసింది. గతంలో కొందరు ఆయనకు దూరమైనా.. ఇప్పుడు చేరువ చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేసుకునే 'మంత్రదండం' సంక్షేమ, పథకాల తాలూకు ఎసెన్స్ తగ్గకుండా.. ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కూడా జగన్ రెడీ అయ్యారని సమాచా రం. ప్రస్తుతం ఆపరేషన్ వైసీపీపై గత రెండు రోజులుగా జగన్ అంతర్గతంగా చర్చించుకుంటున్నారని.. దీనిలో ఒకరిద్దరు ఢిల్లీకి చెందిన నాయకులు(ఓ కీలక పార్టీ అని ప్రచారం జరుగుతోంది.) కూడా ఉన్నార ని.. సమాచారం. అయితే.. అరెస్టు కాకుండా చర్యలు తీసుకునే ప్రయత్నం మంచిదని.. కొందరు చెబుతున్నారు. సో.. మొత్తానికి ఆపరేషన్ వైసీపీ అయితే.. స్టార్ట్ అయింది. ఇది ఎలాంటి మలుపు తీసుకుంటుంది. ఏమేరకు వైసీపీకి మేలు చేస్తుంది? అనేది చూడాలి.

# లోకేష్ టీమ్ లో అంతా యువతరమే

కడప, మే 29, నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీలో లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? టిడిపిలో సీనియర్లంతా ఇప్పుడు ముక్తకంఠంతో కోరుకుంటున్నది అదే. మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంచి సమయం అని చంద్రబాబుకు సూచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి నాయకత్వ పరంగా ఎటువంటి లోటు లేదు. అపర చాణిక్యుడిగా పేరొందిన చంద్రబాబు ఉన్నారు. కానీ చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దృష్ట్యా.. నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయంలో పార్టీలో చంద్రబాబు లేరు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అక్కడకు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో టిడిపి తరపున చంద్రబాబు పోటీ చేయలేదు. కానీ పార్టీలో చేరిన నాటి నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. అదే చంద్రబాబు రాజకీయానికి ప్లస్ గా మారింది. చంద్రబాబు టీం లోకి పూసపాటి అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కింజరాపు ఎర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప.. ఇలాంటి నేతలంతా చంద్రబాబు సన్నిహితులుగా ముద్రపడ్డారు. చంద్రబాబుతో పార్టీ వీరు రాజకీయంగా ఎదిగారు. చంద్రబాబు ముఖ్యమంత్రి



అయిన ప్రతిసారి వీరికి ప్రాధాన్యత దక్కుతూనే ఉంది. వీరు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని మరింత పెంచుకునేలా చేశారు.అయితే ఇప్పుడు లోకేష్ అటువంటి టీం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు దశాబ్దాల పాటు టిడిపి ఉనికి చాటుకునేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే చంద్రబాబుకు మాదిరిగా లోకేష్ కు సైతం వలయంగా ఉండే నాయకత్వం ఇప్పుడు అవసరం. ఇప్పటికే లోకేష్ టీం పటిష్ట దిశగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ టీం పనిచేసింది. ఆ టీం కు చెందిన కొంతమంది ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలకు ఎన్నికయ్యారు కూడా. అయితే చంద్రబాబు సన్నిహిత నేతల వారసులు కూడా.. లోకేష్ టీంలో ఉండడం విశేషం.వాస్తవానికి శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు తెలుగుదేశం పార్టీకి పటిష్ట నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడపడం, సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శక నిలవడం, అధినేతకు నమ్మకస్తులుగా ఉండేవారే ఈ టీంలో తప్పకుండా ఉంటారు. అయితే అలాంటివారు ఎవరు అన్నది ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది. శ్రీకాకుళం నుంచి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష, విజయనగరం నుంచి సుజయకృష్ణ రంగారావు, అదితి గజపతిరాజు? విశాఖ జిల్లా నుంచి గంటా శ్రీనివాస్, చింతకాయల విజయ్, వంగలపూడి అనిత? గోదావరి జిల్లాల నుంచి జ్యోతుల నవీన్, సానా సతీష్, పుట్ట మహేష్ కుమార్ యాదవ్.. కృష్ణాజిల్లా నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, బుద్ధ వెంకన్న పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గుంటూరు జిల్లా నుంచి కోడెల శివరాం, కోవెలమూడి రవీంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, లావు శ్రీకృష్ణదేవరాయలు.. ప్రకాశం జిల్లా నుంచి దామచర్ల సత్య.. నెల్లూరు జిల్లా నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. రాయలసీమ జిల్లాల నుంచి బైరెడ్డి శబరి, రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, పరిటాల శ్రీరామ్, జెసి పవన్ రెడ్డి, అస్మిత్ రెడ్డి వంటి వారు లోకేష్ టీం అని ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## బ్రహ్మంగారిమఠం మండలం నుండి భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

### ప్రతి గ్రామము నుండి మహానాడుకు వెళ్ళిన ప్రజలు ,కార్యకర్తలు

బ్రహ్మంగారిమఠం,మహానాడులో భాగంగా కడపలో మూడో రోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు బ్రహ్మంగారి మఠం మండలం లోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు ఈ మహానాడు కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన పిలుపునందుకొని బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ముడుమాల పోల్ రెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి సాంబశివారెడ్డి పూజా శివ యాదవ్ సుధాకర్ యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామము నుండి తెదేపానేతలుబహిరంగసభకు తరలి వెళ్లారు ఉదయం 8 గంటలకే మండల ంలోని అన్ని గ్రామాలకు తెదేపా నేతలు బస్సులను బస్సులలో బయలుదేరి తరలి వెళ్లారు వారితోపాటు పచ్చ జెండాలు బ్యానర్లు పెద్ద ఎత్తున ప్రదర్శన చేసుకుంటూ తరలి వెళ్లారు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరికి వారు తమ అధినేత పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన పిలుపునకు స్పందించి వేలాదిమంది కార్యకర్తలను తరలించడంలో సఫలీకృతులయ్యారని చెప్పొచ్చు మండలంలో కందిమల్లాయపల్లె కొత్తూరు నరసన్న పల్లె సోమిరెడ్డి పల్లె గంగిరెడ్డిపల్లి మల్లేపల్లి చెంచయ్య గారి పల్లె ముడమల పంచాయతీ పలువురాలపల్లె పంచాయతీ ఇలా మండలంలోని 11 పంచాయతీలలోని అన్ని గ్రామాల నుంచి తెదేపా అభిమానులు కార్యకర్తలు ప్రజలు నందమూరి అభిమానులు కడపకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

## తూర్పు నుంచే ప్రారంభమైన సినిమా వివాదం

కాకినాడ, మే 29, జూన్ 1వ తేదీ నుంచి సినిమా థియేటర్ల బంద్‌కు ఎగ్జిబిటర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్‌లోని ఓ వర్గం పిలుపునిచ్చింది. దీనిని తెలుగు ఫిల్మ్ చాంబర్ ఖండించింది. థియేటర్ల బంద్‌కు ఎలాంటి అవకాశం లేదని ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఈ విషయం చేరింది. జూన్ 12వ తేదీన 'హర హర వీర మల్లు' సినిమా రిలీజ్‌కు ముందు ఇలాంటి ప్రకటనలు రావడం, దానిపై ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ పోలీసు విచారణకు ఆదేశించడంతో ఇది సంచలనంగా మారింది. ఆ నలుగురు ఇండస్ట్రీ వ్యక్తుల వల్లే ఇదంతా అన్న చర్చ తీవ్రంగా సాగింది. దీనిపై దిల్ రాజు, అల్లు అరవింద్ వంటి సినిమా ప్రముఖులు మాట్లాడారు. అయితే, దీనిపై దిల్ రాజు మాట్లాడుతూ ఈ బంద్‌తో తమకు సంబంధం లేదని, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ జనసేన పార్టీ నేతే కారణమని ప్రెస్‌మీట్‌లో ప్రకటించడం మరింత సంచలనంగా మారింది.జనసేన పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన అత్తి సత్యనారాయణ ఎగ్జిబిటర్ కమ్ డిస్ట్రిబ్యూటర్. 'అను శ్రీ ఫిల్మ్స్' పేరుతో సినిమా డిస్ట్రిబ్యూటర్‌గా అత్తి సత్యనారాయణకు పేరుంది. అంతేకాకుండా, తెలుగు సినీ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో కార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లా డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కూడాను. రాజమండ్రిలో జేకే క్లాసిక్‌లో జరిగిన సమావేశంలో ఆయన సినిమా బంద్ పిలుపునకు భాగస్వామి అయ్యారన్న వార్తలు బయటకు వచ్చాయి.సినిమా థియేటర్ల బంద్ పిలుపు అనేది ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడం వల్ల వచ్చింది. ఈ పిలుపు వెనుక అత్తి సత్యనారాయణ ఉండటం వల్ల తూర్పుగోదావరి జిల్లా పేరును దిల్ రాజు ప్రస్తావించారు. అయితే, ఉభయ గోదావరి జిల్లా విషయానికి వస్తే, ఇక్కడ పెద్ద సంఖ్యలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉన్నాయి. ఏపీలో దాదాపు వెయ్యి సింగిల్ స్క్రీన్ థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు ఉంటే, అందులో ఉభయ గోదావరి జిల్లాల్లో 50 నుంచి 60 వరకు థియేటర్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. టికెట్ల ధరల నియంత్రణ, థియేటర్ల అద్దె విధానం కాకుండా రెవెన్యూ షేరింగ్ విధానం అమలు చేయాలని, కొత్త సినిమాలను ఓటీటీలలో కొంత ఆలస్యంగా విడుదల చేయాలని లేకపోతే థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకమని ఇక్కడి ఎగ్జిబిటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా నుంచి ఈ డిమాండ్ మొదలై సినిమా హాళ్ల బంద్ వరకు వెళ్లింది. సినిమా రంగానికి సంబంధించి కూడా ఉభయ గోదావరి జిల్లాల ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. అలా థియేటర్ల బంద్ సమస్య రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది.

# బెజవాడ నుంచి లూప్ లైన్ లోకి ట్రైన్లు

విజయవాడ, మే 29,భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జంక్షన్ లలో ఒకటి. హౌరా- చెన్నై, న్యూ ఢిల్లీ -చెన్నై, విజయవాడ -నిడదవోలు (లూప్ ) వంటి కీలక మైన రైల్వే లైను ఈ స్టేషన్ గుండా వెళ్తాయి. 10 ప్లాట్ ఫామ్ లు,24 ట్రాకులు తో రద్దీగా ఉండే ఈ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రైళ్లన్నీ ఇతర స్టేషనులకు తరలి వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం కేవలం 6 ఎక్స్ప్రెస్ రైళ్లు మాత్రమే విజయవాడ నుంచి (అంటే ఆరిజన్ స్టేషన్ విజయవాడ గా) నడుస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ స్టేషన్ నుంచి బయలుదేరే ఎక్స్ప్రెస్ రైళ్లు 6 మాత్రమే ఉన్నాయి. అవి 3 సిస్టర్స్ గా పిలుచుకునే1) ట్రైన్ నెంబర్ 12713- విజయవాడ- కాచిగూడ- శాతవాహన ఎక్స్ ప్రెస్2) ట్రైన్ నెంబర్ 12711- విజయవాడ- చెన్నై - పినాకిని ఎక్స్ ప్రెస్3) ట్రైన్ నెంబర్ 12718- విజయవాడ- విశాఖపట్నం- రత్నాచల్ ఎక్స్ ప్రెస్ఈ మూడు సూపర్ ఫాస్ట్ రైళ్లను త్రీ సిస్టర్స్ గా పిలుస్తారు. ఈ మూడూ ఉదయం 6 గంటల ప్రాంతంలో విజయవాడ స్టేషన్ నుండి బయలుదేరి మళ్లీ సాయంత్రానికి విజయవాడ చేరుకుంటాయి.అవి ట్రైన్ నెంబర్ 12707/12708 చెన్నై- విజయవాడ- చెన్నై జన శతాబ్ది ఎక్స్ప్రెస్. ఇది మంగళవారం మినహా మిగిలిన 6 రోజులూ ప్రయాణిస్తుంది. విజయవాడలో మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ ట్రైన్ బయలుదేరుతుంది.2) 12743/12744- గూడూరు- విజయవాడ- గూడూరు- విక్రమసింహపురి అమరావతి ఎక్స్ ప్రెస్. ఈ ట్రైన్ ప్రతిరోజు విజయవాడలో 6 గంటలకు బయలుదేరుతుంది. 3) 12796/12795 లింగంపల్లి- విజయవాడ- లింగంపల్లి ఎంప్లాయిస్ స్పెషల్. ఈరైలు ప్రతిరోజు సాయంత్రం 5:30 కి విజయవాడలో బయలుదేరి లింగంపల్లి వెళుతుంది.ఓవరాల్ గా విజయవాడకు ప్రస్తుతం మిగిలిన ఆరు ఇంటర్సిటీ రైళ్లు ఇవి మాత్రమే. ఇంతకుముందు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లే ధర్మవరం రైళ్లను ఇప్పుడు మచిలీపట్నం నుంచి ఒకటి, నరసాపురం మరొకటి గా మార్చేశారు. అలాగే విజయవాడ హౌరా మధ్య తిరిగే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ ను తిరుపతి కి తీసుకుపోయారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమైన విజయవాడ రాయగడ ప్యాసింజర్ ను ఎక్స్ప్రెస్ గా ప్రమోట్ చేసి దానిని గుంటూరు రాయగడగా మార్చేశారు. ప్రస్తుతం విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందేభారత్ ను కూడా నరసాపురం నుంచి నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే అతి ముఖ్యమైన విజయవాడ రైల్వే స్టేషన్ ఆరిజన్ స్టేషన్గా ఉండే ఆరు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లు కొన్ని ప్యాసింజర్ రైళ్లు మాత్రమే మిగులుతాయి.విజయవాడ స్టేషన్ కి అతి ముఖ్యమైన సమస్య స్థలం లేకపోవడం. ఎప్పుడో 1888లో కట్టిన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఏడు ప్లాట్ ఫామ్ లు ఉండేవి. ప్రస్తుతం వన్ టౌన్ సైడు మరో మూడు ప్లాట్ ఫామ్ లు పెంచి మొత్తానికి 10 చేశారు. ప్రస్తుతం ఈ స్టేషన్ ఔుఉ 1 క్యాటగిరి లో ఉంది. అంటే కనీసం లక్ష మంది ప్రయాణికులు రోజు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. 190 ట్రైన్స్,170 గూడ్స్ రైళ్లు విజయవాడ స్టేషన్ మీదుగా ప్రతిరోజు ప్రయాణిస్తుంటాయి. దానితో స్టేషన్ నుండి కొత్తగా బయలుదేరే రైళ్లను వేయలేకపోతోంది రైల్వే శాఖ. హాలో కొత్తగా వేసే రైళ్లకి ఇక్కడ ప్లేస్ ఉండటం లేదు. ఏదన్నా కొత్త రైలు విజయవాడ నుంచి బయలుదేరేలా దానిని ప్లాట్ ఫామ్ పై ఎక్కువసేపు నిలిపి ఉంచాలి. దానివల్ల వేరే రైళ్లకు అడ్డంకిగా మారుతుంది. అందుకే ప్రస్తుతం కొత్త రైళ్లను విజయవాడ నుంచి బయలుదేరేలా వేయడం లేదు. పోనీ ప్లాట్ఫామ్ లు పెంచుదామా అంటే విజయవాడ రైల్వే స్టేషన్ సరిగ్గా నగరం నడిబొడ్డున ఉంది. అక్కడ కొత్తగా ప్లాట్ ఫామ్ లు కట్టే అవకాశం లేదు. ప్రస్తుతం ఈ సమస్యకు విజయవాడకి చుట్టుపక్కల శాటిలైట్ స్టేషన్లు కట్టడం ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది రైల్వే శాఖకు. అందుకే విజయవాడ నిడదవోలు మార్గంలో రామవరప్పాడు, విజయవాడ హౌరా మార్గంలో గుణదల, విజయవాడ న్యూఢిల్లీ మార్గంలో రాయనపాడు స్టేషన్లను సాటిలైట్ స్టేషన్లుగా ఆధునికంగా మార్చుతున్నారు. మరొక మూడు నాలుగు నెలల్లో ఇవి రెడీ అయిపోతే చాలా ట్రైన్లను విజయవాడ మెయిన్ స్టేషన్కు రాకుండా డైవర్ట్ చేయొచ్చు. అప్పుడు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లేలా సరికొత్త రైళ్లను కేటాయించే అవకాశం కేంద్రానికి ఉంటుంది. అందుకే రైల్వే డిపార్ట్మెంట్ ఈ సాటిలైట్ స్టేషన్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



# ఈ కాలంలో ఈ పండు తినండి... షుగరు అనేదే రాదు



1 నేరేడు పండును జామున్ లేదా బ్లాక్ ప్లమ్ అని కూడా అంటారు. ఇది రుచితోపాటు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన పండు. వర్షాకాలంలో లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నేరేడు పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచదు. ఇందులో "జాంబోలిన్" అనే సమ్మేళనం ఉంటుంది, ఇది పిండి పదార్థాన్ని చక్కెరగా మార్చడాన్ని నిరోధించడం ద్వారా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంటువ్యాధుల నుంచి రక్షిస్తుంది నేరేడు పండు, దాని గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక మూత్ర విసర్జన, దప్పిక వంటి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. నేరేడు పండులో పీచు పదార్థం మెండుగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. కడుపునకు సంబంధించిన సమస్యలను తగ్గించి, పేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. నేరేడు పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అంటువ్యాధులు, జలుబు, దగ్గు వంటి సాధారణ అనారోగ్యాల నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఫైబ్రోమయాల్జియా కావచ్చు.. జాగ్రత్త! " ఖాళీ కడుపుతో మాత్రం తినొద్దు ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. అలాగే పొటాషియం అధికంగా ఉంటుంది. రక్త నాళాలను విస్తరించి రక్త ప్రవాహాన్ని సులభతరం చేసి రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు గుండె కండరాలను బలోపేతం చేసి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నేరేడు పండులో ఆంథోసైనిన్‌లు, ఫ్లేవనాయిడ్‌లు, పాలిఫెనాల్స్‌తో సహా అనేక రకాల శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మొటిమలు, ముడతలు తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహార ఎంపిక. నేరేడు పండులో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఎముకలు దృఢంగా ఉండటానికి సహాయపడతాయి. అయితే వీటిని ఎప్పుడూ ఖాళీ కడుపుతో తినకూడదు.

# కాళ్ల వాపులు, నొప్పులు.. కిడ్నీ సమస్యలే కాదు ఇవి కూడా కారణాలు కావచ్చు!

చాలామంది కాళ్ల నొప్పులు, కాళ్ల వాపులతో బాధపడుతూ ఉంటారు. కాళ్ళలో నీరు చేరి నొక్కితే సొట్టలు పడుతున్నాయని, అనారోగ్య సమస్య వచ్చిందని తెగ దిగులు పడుతూ ఉంటారు. అయితే కాళ్ల వాపులు ఏర్పడడానికి అనేక కారణాలు ఉంటాయి. కొంతమందికి చిన్న చిన్న కారణాలతో కూడా కాళ్లు వాపులు వస్తూ ఉంటాయి. కదలకుండా కూర్చుని పని చేసే వాళ్ళకి, లేదా ఎక్కువ దూరం ప్రయాణాలు చేసే వాళ్ళకి కాళ్లవాపు వస్తూ ఉంటుంది. కాళ్ళ వాపులు ఎందుకు వస్తాయి? అయితే నొప్పులు ఎక్కువగా ఉంటేనే కాళ్ల వాపు గురించి పట్టించుకుంటారు. లేదంటే కాళ్ల వాపు గురించి పెద్దగా ఎవరు పట్టించుకోరు. అయితే కాళ్ల వాపుకి గల కారణాలు ఏమిటి? ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉంటే కాళ్ల వాపులు వస్తాయి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. కిడ్నీ సమస్యలే కాదు కాళ్ళ వాపులకు అనేక కారణాలు చాలామంది కిడ్నీ పనితీరు తగ్గినప్పుడు మాత్రమే కాళ్ళ వాపులు వస్తాయని చెబుతూ ఉంటారు. కానీ



కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు కాళ్ల వాపు రావడం సాధారణమైన విషయం అయినప్పటికీ కేవలం కిడ్నీ సమస్య వల్లనే కాళ్ల వాపులు రావు. ఇంకా కాళ్ళ వాపులకు అనేక కారణాలు కూడా ఉన్నాయి.కాళ్ల రక్తనాళాలు లీక్ అవ్వడం వల్ల కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. ఈ కారణాలతోనూ కాళ్ళ వాపులు కొన్ని రకాల మెడిసిన్స్ వాడటం వల్ల, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల, నొప్పులు తగ్గే టాబ్లెట్లు వేసుకోవడం వల్ల కూడా కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. గుండె సమస్య ఉన్నప్పుడు, లివర్ పనితీరు తగ్గినప్పుడు, థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నప్పుడు కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్ ఉన్న వాళ్ళల్లో డయాబెటిక్ న్యూరోపతి వంటి సమస్యలు ఉన్నప్పుడు కాళ్ల వాపు వచ్చే అవకాశం ఉంది. హార్మోన్ల మార్పు కారణంగా కాళ్ళ వాపులు కాళ్ల రక్తనాళాలలో వాల్వ్ పనితీరు సరిగా లేకపోతే కాళ్లు, పాదాలలో నీరు చేరి కాళ్ల వాపులు వచ్చే అవకాశం ఉంది. శరీరంలో హార్మోన్ల ఇన్ బాలన్స్ వల్ల కూడా కాళ్ళ వాపులు వచ్చే అవకాశం ఉంది .ఇక గర్భవతిగా ఉన్న సమయంలో కూడా శరీరంలో హార్మోన్ల మార్పు కారణంగా కాళ్ళ వాపులు వచ్చే అవకాశం ఉంది. కాళ్ళ వాపులను నిర్లక్ష్యం చెయ్యొద్దు. అవి ఎందుకు అలా వచ్చాయో తెలుసుకుని సరైన వైద్యుల సలహాలను తీసుకుని జాగ్రత్త పడితే మంచిది.

# విపరీతమైన తలనొప్పి, కాలు, చెయ్యి తిమ్మిరి.. బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదం!

హార్ట్ స్ట్రోక్ తో మాత్రమే కాదు బ్రెయిన్ స్ట్రోక్ తో కూడా ప్రాణాల మీదకు వస్తుంది. హార్ట్ స్ట్రోక్ అయినా, బ్రెయిన్ స్ట్రోక్ అయినా ముందు చెప్పే వస్తుంది. అయితే మన శరీరంలో కలిగే మార్పులను, కనిపించే లక్షణాలను జాగ్రత్తగా గుర్తించి ముందుగానే చికిత్స తీసుకోగలిగితే వీటి నుంచి బయటపడవచ్చు. ప్రస్తుతం సమాజంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే లక్షణాలు చాలామంది బ్రెయిన్ స్ట్రోక్ తో మంచం పడుతున్నారు. కదలలేని స్థితిలోకి చేరుకుంటున్నారు. ఇంకా అటువంటివారు మన శరీరం ముందుగానే ఇచ్చే లక్షణాలను గుర్తించి వైద్య సహాయం తీసుకుంటే బ్రెయిన్ స్ట్రోక్ నుంచి బయటపడవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు ఎటువంటి లక్షణాలను చూపిస్తుంది అనే వివరాలలోకి వెళితే ఈ లక్షణాలు ఉంటె జాగ్రత్త బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి ముందు కొన్ని లక్షణాలు మనకి కనిపిస్తాయి, ముఖం, చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి రావడం, విపరీతమైన బలహీనత, మాట్లాడడంలో ఇబ్బంది ఎదురు కావడం వంటి లక్షణాలు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముందు కనిపిస్తాయి. ఇది మాత్రమే కాదు ఒక కన్ను లేదా రెండు కళ్ళల్లో అస్పష్టమైన, లేదా డబుల్ దృష్టి, అంతేకాకుండా అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెదడులోని ఏ భాగం ప్రభావితమైంది అనే దానిని బట్టి లక్షణాలు ఒక్కొక్కసారి వాంతులు, కళ్ళు తిరిగి పడిపోవడం, నడవడం లోనూ, బ్యాలెన్సింగ్ చేయడంలోనూ ఇబ్బంది ఎదుర్కోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే బ్రెయిన్ స్ట్రోక్ యొక్క లక్షణాలు మెదడులోని ఏ భాగం ప్రభావితమైంది అనే దానిపైన ఆధారపడి ఉంటాయి. ఇక కొన్ని సందర్భాలలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కళ్ళ రెప్పలు మూత పడిపోవడం ఏదైనా మింగడంలో ఇబ్బంది కంటి కదలికలలో మార్పులు రావడం వంటివి కూడా కనిపిస్తాయి. మీకీ సమస్య ఉన్నట్టే... జాగ్రత్త! అసలే నిర్లక్ష్యం చెయ్యొద్దు బ్రెయిన్ స్ట్రోక్ అనేది చాలా అత్యవసరమైన వైద్య పరిస్థితి. పైన పేర్కొన్న లక్షణాలలో ఏ లక్షణం కనిపించినా వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి లేదంటే కదలలేని స్థితికి చేరుకోవచ్చు స్ట్రోక్ వల్ల మెదడుకు శాశ్వత నష్టం జరగవచ్చు. దీర్ఘ కాలిక వైకల్యం రావచ్చు. కొన్ని కేసులలో ఇది మరణానికి కూడా దారి తీయవచ్చు. కాబట్టి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కనిపిస్తే అసలే నిర్లక్ష్యం చేయకండి.



# మామిడి పండు తింటే కచ్చితంగా క్యాన్సర్ వస్తుంది!




మామిడిపండును కాల్షియం కార్బైడ్ వంటి హానికరమైన రసాయనాలతో కృత్రిమంగా పండిస్తే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలతోపాటు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాల్షియం కార్బైడ్ అనేది మామిడిపండ్లను వేగంగా పండించడానికి అక్రమంగా ఉపయోగించే ఒక రసాయనం. ఇది నీటితో కలిసినప్పుడు ఎసిటిలిన్ వాయువును విడుదల చేస్తుంది. ఈ ఎసిటిలిన్ వాయువులో తరచుగా ఆర్సెనిక్, ఫాస్ఫరస్ హైడ్రైడ్‌లు వంటి హానికరమైన మలినాలు ఉంటాయి. ఇవి మానవ ఆరోగ్యానికి విషపూరితం. క్యాన్సర్ ప్రమాదం కాల్షియం కార్బైడ్ మరియు దానిలోని మలినాలకు దీర్ఘకాలికంగా గురికావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటివి వస్తాయి. వీటితోపాటు కాల్షియం కార్బైడ్‌తో పండిన పండ్లను తినడం వల్ల అనేక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాల వంటి జీర్ణ సమస్యలు, తలనొప్పి, మైకం, మానసిక సమస్యలు, నిద్రలేమి, జ్ఞాపకశక్తి కోల్పోవడం, బలహీనత, తిమ్మిర్లు, మూర్ఛ వంటి నరాల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది. గొంతు మంట, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటంలాంటి శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. చర్మ సమస్యలు చర్మంపై దద్దుర్లు, పుండ్లు రావడంతోపాటు కొన్ని తీవ్రమైన సందర్భాల్లో గుండె వైఫల్యం, ఇతర ప్రాణాంతక సమస్యలకు కూడా దారితీయవచ్చు. సహజంగా పండ్లు పండటానికి ఎథిలీన్ అనే మొక్కల హార్మోన్ కారణం. కృత్రిమంగా పండించడానికి ఉపయోగించే ఎథిలీన్ గ్యాస్ సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. చాలా దేశాలలో దీనికి అనుమతి ఉంది. కాల్షియం కార్బైడ్‌తో పోలిస్తే ఎథిలీన్ ఆరోగ్య సమస్యలను కలిగించదు. కృత్రిమంగా పండిన మామిడి పండ్లను గుర్తించడం ఎలా? రసాయనాలతో పండిన మామిడి పండ్లు ప్రకాశవంతమైన, అసహజమైన పసుపు లేదా ఆకుపచ్చ రంగులో ఉంటాయి కానీ లోపల పచ్చిగా ఉండవచ్చు. సహజంగా పండినవి సాధారణంగా ఏకరీతి రంగును కలిగి ఉంటాయి. కృత్రిమంగా పండిన మామిడిపండ్లకు సహజమైన తీపి రుచి ఉండదు. కొన్నిసార్లు రసాయన లేదా వెల్లుల్లి వాసన రావచ్చు. నోట్లో పెట్టినప్పుడు కొద్దిగా మంటగా అనిపించవచ్చు. ఒక బకెట్ నీటిలో మామిడిపండ్లను వేయండి. రసాయనాలతో పండినవి తేలిపోతాయి, సహజంగా పండినవి మునిగిపోతాయి. కాల్షియం కార్బైడ్ వాడిన పండ్లపై నల్లటి మచ్చలు లేదా తెల్లటి పొడి అవశేషాలు ఉండవచ్చు.నేరుగా రైతుల నుండి మామిడి పండ్లను కొనుగోలు చేయండి. సహజంగా పండిన పండ్లను ఎంచుకోండి. పండ్లు కొన్న తర్వాత వాటిని బాగా కడిగి, అవసరమైతే ఉప్పు నీటిలో కొంతసేపు నానబెట్టి తినండి. సీజన్‌లో లభించే పండ్లను మాత్రమే తినడానికి ప్రయత్నించండి.ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని భారతదేశంలోఈూాంఎ నిషేధించింది. అయినప్పటికీ ఇది ఇంకా వాడుకలో ఉంది కాబట్టి పండ్లను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం

# నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు తిన్నారా?

1 నెల్లూరు చేపల పులుసు ఆంధ్రప్రదేశ్ వంటకాల్లో చాలా ప్రసిద్ధి చెందింది. దీని ప్రత్యేకత దాని చింతపండు పులుపు, కారం, మసాలాల సమతుల్యత. ఇది గరం మసాలాలు లేకుండా కేవలం మెంతులు, వెల్లుల్లి, కొన్ని ఇతర మసాలాలతో చేసే పాత పద్ధతిలో చేయడంవల్ల చాలా రుచిగా ఉంటుంది. నెల్లూరు చేపల పులుసు ఎలా తయారు చేస్తారనే విషయాన్ని తెలుసుకుందాం. కావాల్సిన పదార్థాలు చేప ముక్కలు: 1 కిలో (బొచ్చ, కోరమీను, రవ్వ చేపలు వంటివి మంచివి. ముక్కలు మందంగా ఉంటే పులుసులో విరిగిపోకుండా ఉంటాయి.) చింతపండు: 80 గ్రాములు (సుమారు పెద్ద నిమ్మకాయ సైజు) ఉల్లిపాయలు: 1-2 పెద్దవి (సన్నగా తరిగినవి లేదా పేస్ట్ చేసినవి) టమాటాలు: 2-3 మధ్యస్థంగా (ముక్కలుగా తరిగినవి లేదా పేస్ట్ చేసినవి - కొందరు నెల్లూరు వంటకాల్లో టమాటా వాడరు) పచ్చిమిర్చి: 3-4 (నిలువుగా చీల్చినవి) కరివేపాకు: 2-3 రెమ్మలు అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ (కొందరు పాత పద్ధతిలో వాడరు, మసాలా పొడిలో వెల్లుల్లి కలుపుకుంటారు) పసుపు: 1/2 టీస్పూన్ కారం పొడి: 2-3 టేబుల్ స్పూన్లు (మీ కారానికి తగ్గట్టు) ఉప్పు: రుచికి సరిపడా నూనె: 4-5 టేబుల్ స్పూన్లు (నువ్వుల నూనె లేదా వేరుశెనగ నూనె మంచిది) మామిడికాయ ముక్కలు: 1/2 (కొంచెం పుల్లని మామిడికాయ, సీజన్ లో ఐచ్ఛికం) కొత్తిమీర: కొద్దిగా (తరుగు) తాలింపు కోసం: మెంతులు: 1/2 టీస్పూన్ ఆవాలు: 1/2 టీస్పూన్ జీలకర్ర: 1/2 టీస్పూంచివరగా వేసే మసాలా పొడి కోసం (ముఖ్యమైనది) మెంతులు: 1 టీస్పూన్ ఫైబ్రోమయాల్జియా కావచ్చు.. జాగ్రత్త! " ధనియాలు: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర: 1/2 టీస్పూన్ వెల్లుల్లి రెబ్బలు: 8-10 (పొట్టు తీసినవి) తయారీ విధానం చేప ముక్కలు సిద్ధం చేయడం చేప ముక్కలను 2-3 సార్లు శుభ్రంగా కడగండి.



ఉప్పు, నిమ్మకాయ లేదా పసుపు వేసి కడగడం వల్ల చేప వాసన తగ్గుతుంది. శుభ్రం చేసిన చేప ముక్కలను ఒక వెడల్పాటి గిన్నెలోకి తీసుకుని, కొద్దిగా ఉప్పు, పసుపు, 1-2 టీస్పూన్ల కారం వేసి జాగ్రత్తగా కలపండి. ముక్కలకు బాగా పట్టేలా చూడండి. చింతపండు పులుసు చింతపండును ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగే వరకు వేడి నీళ్లు పోసి 15-20 నిమిషాలు నానబెట్టండి. నానిన తర్వాత, చింతపండును చేతితో బాగా పిసికి, చిక్కటి రసం తీయండి. గుజ్జును పక్కన పారవేయండి. మసాలా పొడి తయారీ ఒక చిన్న పాన్/కడాయి తీసుకుని, మెంతులు, ధనియాలు, జీలకర్ర వేసి దోరగా, సువాసన వచ్చే వరకు వేయించండి. రంగు మారకూడదు. వీటిని చల్లార్చి, మిక్సీలో లేదా రోట్లో పొడి చేసుకోండి. ఈ పొడికి వెల్లుల్లి రెబ్బలను చేర్చి, మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా (అల్లం వెల్లుల్లి పేస్ట్ లా) మిక్సీ పట్టుకోండి. ఇది పులుసుకు మంచి సువాసన, రుచిని ఇస్తుంది. పులుసు తయారీ ఒక మందపాటి అడుగున్న వెడల్పాటి కడాయి లేదా పాన్ తీసుకుని, నూనె వేసి వేడి చేయండి. నెల్లూరు చేపల పులుసుకి నూనె కొంచెం ఎక్కువగా ఉంటేనే రుచిగా ఉంటుంది. నూనె వేడి అయ్యాక, తాళింపు కోసం ఆవాలు, మెంతులు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. మెంతులు ఎర్రగా వేగితే మంచి ఫ్లేవర్ వస్తుంది. తరువాత కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేయించండి. సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. (కొందరు టమాటా పేస్ట్ లేదా ముక్కలు ఈ దశలో వేస్తారు, పచ్చి వాసన పోయే వరకు వేయించాలి). ఇప్పుడు ముందుగా సిద్ధం చేసుకున్న చింతపండు పులుసును వేయండి. రుచికి సరిపడా ఉప్పు, కారం పొడి, పసుపు వేసి బాగా కలపండి. పులుసును బాగా మరిగించి చిక్కబడటం ప్రారంభించిన తర్వాత నూనె పైకి తేలే వరకు సుమారు 10-15 నిమిషాలు మరగనివ్వాలి. ఈ దశలో మామిడికాయ ముక్కలు (వాడేటట్లయితే) వేసి మరో 5 నిమిషాలు ఉడికించండి. చేపలు వేయడం పులుసు బాగా మసిలిన తర్వాత, ముందుగా మారినేట్ చేసి పెట్టుకున్న చేప ముక్కలను పులుసులో జాగ్రత్తగా ఒక్కొక్కటిగా పేర్చండి. చేప ముక్కలు వేసిన తర్వాత గరిటెతో కలపకుండా, కడాయిని పట్టుకొని అటు ఇటు నెమ్మదిగా కదపండి, తద్వారా ముక్కలు పులుసులో మునిగిపోతాయి. గరిటెతో కలిపితే ముక్కలు విరిగిపోయే అవకాశం ఉంది. మూత పెట్టి, తక్కువ మంటపై 7-10 నిమిషాలు ఉడికించండి. చేపలు త్వరగా ఉడుకుతాయి కాబట్టి ఎక్కువ సేపు ఉడికించకూడదు. మసాలా సర్వింగ్ చేపలు ఉడికిన తర్వాత, ముందుగా తయారుచేసుకున్న మెంతులు-ధనియాలు-జీలకర్ర-వెల్లుల్లి పేస్ట్ (మసాలా పొడి) వేసి, మరోసారి కడాయిని నెమ్మదిగా కదపండి. కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి, మరో 2-3 నిమిషాలు సన్నటి మంటపై ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. నెల్లూరు చేపల పులుసు వెంటనే తినడం కంటే, 3-4 గంటల తర్వాత లేదా మరుసటి రోజు తింటే రుచి చాలా బాగుంటుంది. మసాలాలు చేపలకు బాగా పట్టి రుచి మెరుగుపడుతుంది. ఈ నెల్లూరు చేపల పులుసు వేడి వేడి అన్నంతో చాలా రుచిగా ఉంటుంది.




# సనాతన ధర్మంతో ప్రచారం స్ట్రాటజీ!



సనాతన ధర్మం పరిరక్షకుడిగా పవన్ కళ్యాణ్ ఆ మధ్య పెద్ద ఎత్తున ఉద్యమించిన సంగతి తెలిసిందే. తిరుపతి లడ్డు కల్తీ ఆరోపణల్లో భాగంగా పవన్ మాలలోనే తిరుమల మెట్లను శుభ్ర పచడం..వాటికి పసుపు గంధం రాయడంతో? దీనిపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. ఈ అంశంపై టీవీల్లో...సోషల్ మీడియాల్లో పెద్ద ఎత్తున డిబేట్లు జరిగాయి. జాతీయ మీడియాలో సైతం చర్చనీయాంశంగా మారింది. ఆ సమయంలో జనసైనికులు చాలా ప్రాంతాల్లో పరిరక్షణ చర్చలకు దిగారు. దీంతో పవన్ పేరు దేశ వ్యాప్తంగా మారు మ్రోగిపోయింది. తాజాగా ఇదే సనాతన ధర్మం పేరుతో 'హరిహరవీరమల్లు' ప్రచారం పనులు మొదలు పెట్టారు. మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ సనాతన ధర్మం గొప్పతనాన్ని వీరమల్లు పాత్ర చాటుతుందని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. దీంతో సనాతని పాయింట్ తో నే జనాన్ని సినిమాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం మొదలు పెట్టారన్నది అర్ధమవుతుంది. మొఘల సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఆ సామ్రాజ్యంపై వీరమల్లు పవన్ చేసే పోరాటం ప్రధా నంగా హైలైట్ అవుతుంది. ఈ కథకి సనాతన ధర్మానికి సంబంధం ఉండటంతో ఈ అంశాన్ని మేకర్స్ ప్రచారం పరంగా కలిసొస్తుందని ఎత్తుకున్నారు. ప్రచారం పనులు మొదలైన నేపథ్యంలో రిలీజ్ అయ్యే వరకూ ప్రచారం పీక్స్ లోనే ఉంటుంది. జూన్ 12 న చిత్రం రిలీజ్ అవుతుంది. మరి పవన్ సనాతన ధర్మం క్రేజ్ జాతీయ స్థాయిలో ఎలా కలిసొస్తుందో చూడాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇలాంటి సినిమాలకు మంచి ఆదరణ ఉంటుంది. హిందుత్వం కాన్సెప్ట్ కి అక్కడ ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. సౌత్ లో మాత్రం కొన్ని రాష్ట్రాల్లో అందుకు భిన్నమైన సన్నివేశం ఉంటుంది అన్న సంగతి తెలిసిందే.

# ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది. దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2' సిద్దమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది. మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి. వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?




సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే.తాజాగా రేపు బైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. . మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి. ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది. అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.



# అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?

హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమానపడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా, విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



## జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంచేలా చూడాలి.
:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



నంద్యాల(విజయ సారథి):వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ మంచి దిగుబడి ఫలాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రైతులకు సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో నిర్వహించిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ సకాలంలో పంటకు అవసరమైన రసాయనాలు అందజేయడానికి డ్రోన్స్

# డ్రోన్స్ సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోండి.

ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతులు పెద్ద ఎత్తున వ్యవసాయానికి వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 రైతు గ్రూపులకు డ్రోన్స్ అందివ్వడం జరిగిందన్నారు. రైతు ఒక ఎకరా పిచికారీ చేయడానికి 3 నుంచి 4 గంటల సమయం పడితే డ్రోన్స్ ద్వారా ఒక ఎకరాకి కేవలం పది నిమిషాల్లో పిచికారీ పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్ కొనుగోలుకు బ్యాంకుల ద్వారా 80 శాతం వరకు రుణాలు అందజేస్తోందన్నారు. డ్రోన్స్ కొనుగోలు చేసిన గ్రూపుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో రైతు తలసరి ఆదాయాన్ని రూ.2.35 లక్షలకు పెంచేలా జిల్లాలో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2029 నాటికి ప్రతి రైతు తలసరి ఆదాయం మూడు లక్షల వరకు పెంచేలా కూడా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. జిల్లాలో 42 శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి ఉందని, అందులో ఎక్కువ శాతం మహానంది మండలం నుండే స్థూల దేశీయోత్పత్తి అధికంగా పెరిగే అవకాశం ఉందన్నారు. మహానంది మండలంలో రైతు తలసరి ఆదాయం రూ.3.60 లక్షల వరకు ఉందని ఆ దిశగా అన్ని మండలాలు అభివృద్ధి చెందాలన్నారు. పంటలకు మోతాదుకు మించి రసాయనాలు, అధిక శాతం నీరు పంటలకు ఇవ్వడం ద్వారా భూసాంద్రత, కార్బన్ కంటెంట్, సూక్ష్మ పోషకాలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొలాల్లో ప్రకృతి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కలెక్టర్ రైతులకు వివరించారు.అంతకుముందు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డ్రోన్స్ వినియోగంపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, ఐసిఏఆర్ శాస్త్రవేత్త డా. సూగన్న, కేవీకే శాస్త్రవేత్త రమణయ్య, ఆత్మ పీడి రత్నకుమార్, ఏడిఏ నంద్యాల రాజశేఖర్, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఎమ్పిటిసి, జెడ్పిటిసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆ కేసులో వంశీకి బిగ్ రిలీఫ్



విజయవాడ, మే 29: వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట లభించింది. వంశీని రెండో సారి పోలీస్ కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది నూజివీడు కోర్టు. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వంశీని రెండోసారి కస్టడీకి ఇవ్వాలంటూ హనుమాన్ జంక్షన్ పోలీసులు కోర్టును కోరారు. మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో విచారణ జరిగింది. గతంలో ఇదే కేసులో రెండు రోజుల పాటు వంశీని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారని వంశీ తరపు న్యాయవాది వాదించారు.అయితే కస్టడీకి తీసుకున్న సమయంలో వంశీ అస్వస్థతకు గురయ్యారని, దీంతో విచారణ సరిగా జరగలేదని పోలీసులు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం రెండు రోజుల్లో ఏం విచారణ చేశారో చెప్పాలని పోలీసులను ఆదేశిస్తూ నేటికి విచారణను వాయిదా వేసింది. ఈరోజు మరోసారి విచారణకు రాగా.. గతంలో ఒకసారి ఇదే కేసులో రెండు రోజుల పాటు కస్టడీకి ఇవ్వటంతో తాజా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.మళ్లీ షాక్ ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వంశీకి మరోసారి రిమాండ్ పొడిగించింది కోర్టు. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నేటితో (గురువారం) వంశీకి రిమాండ్ ముగిసింది. దీంతో వంశీని వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరుపర్చారు. ఈ క్రమంలో వంశీకి జూన్ 12 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.నూజివీడు కోర్టులో మరో పిటిషన్ మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించడానికి అనుమతి ఇవ్వాలని నూజివీడు కోర్టులో వల్లభనేని వంశీ పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న కారణంగా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై ఈరోజు విచారణ జరిపిన కోర్టు.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 2కు వాయిదా వేసింది.పోలీస్ కస్టడీకి వంశీ అనుచరుడు ఇక.. అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వంశీ ముఖ్య అనుచరుడు ఓలుపల్లి మోహన్ రంగాను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రంగాను రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇస్తూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఈరోజు విజయవాడ జిల్లా జైలుకు చేరుకున్న పోలీసులు.. రంగాను జిల్లా జైలు నుంచి గన్నవరం ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం రంగాను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నేడు, రేపు రెండు రోజుల పాటు రంగాను పోలీసులు కస్టడీకి తీసుకుని ప్రశ్నించనున్నారు.

# గండికోటను అద్భుత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.

## :గండికోట పరిశీలనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని


కడప(విజయ సారథి):గండికోట ను ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని గండికోటకు సుమారు 78 కోట్ల పర్యాటక శాఖ నిధులను కేటాయించాం." అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తో కలిసి పెమ్మసాని గండికోట ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. శిథిలమైన నిర్మాణాలను, అద్భుతమైన శిల్పకళ నైపుణ్యాన్ని పరిశీలించిన ఆయన ఈ ప్రాంతాన్ని మరో గ్రాండ్ కెన్యాన్ గా పర్యాటక అభివృద్ధి దిశగా నడిపించాలని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు హయాంలో భారతదేశం మొత్తం పై దండయాత్రలు జరిగినా గండికోటను మాత్రం శత్రువులు చేదించలేకపోయారు. దాదాపు 200 ఏళ్లకు పైగా మనవాళ్లు ఈ కోటను, విజయనగర సామ్రాజ్యాన్ని కాపాడారు. అందులో ప్రధాన పాత్ర పోషించిన చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు గారు కవచంలా నిలబడ్డారు. 1350వ సంవత్సరం నుంచి 1550వ సంవత్సరం వరకు అనేకమంది ఈ గండికోటను శత్రు దుర్భేధ్య కోటగా నిర్మించడంతో పాటు పాలించారు. విజయనగర సామ్రాజ్య యుద్ధాలలో మెలకువలు తెలిసిన సైనికులను తయారు చేయడంలోను, సైనిక శిక్షణ ఇవ్వడంలోనూ ఈ ప్రాంతం పేరుగాంచింది. శత్రువు కోట లోపలకు అడుగు పెట్టడానికి వీలు లేకుండా అప్పట్లోనే అద్భుతమైన ఆర్కిటెక్చర్ తో ఈ కట్టడాలు నిర్మించారు. బహుమనీ సుల్తాన్లు సైతం కోటలోకి వచ్చేందుకు రెండు – మూడు నెలలు ప్రయత్నించి చివరకు చేతగాక విషం పెట్టి గండికోట నాయకులను చంపారు. అప్పుడు మాత్రమే ఈ కోటను చేజిక్కించుకోగలిగారు. శ్రీకృష్ణదేవరాయలు అనంతరం ఇక్కడి కట్టడాలు బాగా పాడుబడ్డాయి. ఇంతటి ఘన చరిత్ర, మన భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. నాతోపాటు ఎన్నారై టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి జయరాం గారు కూడా ఉన్నారు. మేమిరువురం కలిసి ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలను సందర్శించాము. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కూడా ఇలాగే ఉంటుంది. కానీ అక్కడ గ్రాండ్ కెన్యా న్ కి గండికోటలో లాగా నది ప్రవాహం ఉండదు. ప్రకృతి అద్భుత నిర్మితమైనటువంటి కొండలు ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేయవచ్చు. ఈ ప్రాంతం మా పూర్వీకుల కు చెందినది కాబట్టి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోని ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశాము. కేంద్ర టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి సుమారు రూ. 78 కోట్ల నిధులను గండికోట అభివృద్ధి కోసం కేటాయింపు చేసుకున్నాము. కాంట్రాక్ట్ టెండర్లని తుది దశలో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే గారు కూడా చొరచూపి పనులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు



గారు శ్రీకృష్ణదేవరాయలు 100 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సహకరిస్తుంది అనడానికి ఇదే నిదర్శనం. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి అసలు ఏం చేశారు? పర్యాటకపరంగా కూడా కనీసం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారు. రాయలసీమ ప్రజలు అందరూ ఇది గుర్తుపెట్టుకుని కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తున్నాను." అని మాట్లాడారు. ఈ పరిశీలనలో స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు.

## 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలతో ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని, మరో రెండేళ్లలో ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారనుందని ఏపీ బీజేపీ నేత ) లంకా దినకర్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఢిల్లీ లో మీడియాతో మాట్లాడారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని, 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా ఏపీ సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని కొనియాడారు.వికసిత భారత్, వికసిత ఏపీ లక్ష్యం..వికసిత భారత్‌లో ఆంధ్రప్రదేశ్ పాత్రను సీఎం చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారని, వికసిత భారత్, వికసిత ఏపీ లక్ష్యంగా వేగంగా ప్రణాళికలు చేపడుతున్నారని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం చేపడుతుందని లంక దినకర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్య పరిస్థితులు ఉన్న..భారత దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అత్యధిక వృద్ధి రేటు నమోదు చేస్తున్న దేశంగా భారత్ ఉందన్నారు. 2014-19 నుంచి ప్రధాని మోదీ మొదలు పెట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడ్డాయన్నారు. ఆత్మ నిర్భర భారత్ ఫలితాలు ఏ విధంగా ఉన్నాయనేది ఆపరేషన్ సిందూర్ ద్వారా తెలిసిందన్నారు.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుభారత ఆయుధాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, 2047 నాటికి భారత్‌ను విశ్వ గురువుగా నిలిపేలా ప్రధాని మోదీ దేశాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని లంక దినకర్ అన్నారు. గడిచిన 11 ఏళ్లలో జన ధన యోజన ఖాతాలు, పీఎం ఆవాస యోజన, జలజీవన్ మిషన్ ,అమృత పథకం, మరుగుదొడ్ల నిర్మాణం, స్మార్ట్ సిటీలు, గరిబ్ కళ్యాణ్ యోజన, ముద్ర యోజన, ఆయుష్ మాన్ భారత్, గ్రామీణ సడక్ యోజన, పీఎం కిసాన్ యోజన ద్వారా, రైతు సంక్షేమం అనేక పథకాలతో దేశాన్ని కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతోందని లంక దినకర్ వ్యాఖ్యానించారు.కాగా టీమ్ ఇండియాలా అందరూ కలిసి పనిచేసి 2047 నాటికి భారత్‌ను వికసిత భారత్‌గా చేయాలని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన నాలుగు రోజుల క్రితం నీతి ఆయోగ్ 10వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగింది. 'వికసిత రాజ్యం, వికసిత భారత్ ఏ2047' అనే థీమ్‌తో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఇది 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రాష్ట్రాల కీలక పాత్రను ఈ సమావేశంలో చర్చించారు.



## రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువుల పంపిణీ.. ఎందుకంటే..

### మెదటిపేజీ తరువాయి...

చేశారంటూ గత ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. రేషన్ పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఈకేవైసీ 96 శాతం మేర పూర్తి చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని ఆయన పేర్కొన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి తమ ప్రభుత్వం స్వస్తి పలికామన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. జూన్ ఒకటి నుంచి 4. 40 లక్షల మందికి సరుకులు పంపిణీ చేయనున్నామన్నారు. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే.. సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా వాటిని ఇస్తామన్నారు. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచామని తెలిపారు. అన్ని షాపులకు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయని వివరించారు. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నామని చెప్పారు. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించామన్నారు.వృద్దులు, దివ్యాంగులకు వారి వారి ఇళ్లకు వెళ్లి సరుకులు అంద చేస్తామని తెలిపారు. అందుకు అన్ని విధాలా డీలర్లు ను కూడా సన్నద్ధం చేశాని చెప్పారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాలు సైతం రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఎం.డి.యూలు పది శాతం డబ్బులు కట్టారన్నారు. మిగతా నగదు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నామన్నారు. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే సరుకులు ఇవ్వాలని కోరుతున్నారని చెప్పారు.ఈ 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు తెచ్చుకుంటారన్నారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటుందని తెలిపారు. మార్కెట్‌లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే వాటిని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీకి నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..

న్యూఢిల్లీ, మే 29: తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకి తాకింది. ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామెల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ కాంగ్రెస్ మాదిక ఎమ్మెల్యేలు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే,కేసీ వేణుగోపాల్‌ను ఎమ్మెల్యేలు కోరనున్నారు.ఈ సందర్భంగా మాదిగ ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు.

## సిట్ కస్టడీకి లిక్కర్ స్కామ్ నిందితులు..

లిక్కర్ స్కామ్‌లో నిందితులను తమ కస్టడీకి అప్పగించాలంటూ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మూడు రోజులు.. అలాగే ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై వాదనలు పూర్తికావడంతో ఏసీబీ కోర్టు నేడు తీర్పును వెల్లడించింది. నలుగురు నిందితులను రెండు రోజుల పాటు కస్టడీకి అనుమతి



ంచింది. రేపు, ఎల్లుండి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు సిట్ అ ధి కా ం ు ల కు ు అనుమతించింది.కాగా, ఏపీ లిక్కర్ స్కాంపై పూర్తిగా దర్యాప్తు చేయాలని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అతడు చెప్పిన వివరాలు ఆధారంగా తర్వాత విశ్రాంతి ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలతోపాటు బాలాజీ గోవిందప్పను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అయితే, వీరిని తమ విచారణకు అప్పగించాలంటూ సిట్ అధికారులు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఇప్పటికే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని సిట్ అధికారులు ఒకసారి కస్టడీకి తీసుకుని విచారించారు. అయితే, మరోసారి అతడిని తమ కస్టడీకి అప్పగించాలంటూ సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో నిందితులను రెండు రోజుల కస్టడికి అనుమతించింది.అయితే, ఈ కేసులో అరెస్టు అయ్యి రిమాండ్‌లో ఉన్న బాలాజీ గోవిందప్ప.. తన అనారోగ్య రీత్యా బయట నుంచి ఆహారం తెచ్చుకునేందుకు కోర్టును అనుమతి కోరారు. అయితే సోమ, బుధ , శుక్ర వారాల్లో బయట నుంచి భోజనం తెప్పించుకునేందుకు ఏసీబీ కోర్టు అనుమతించింది. జైలు అధికారి పర్యవేక్షణలో ఈ భోజనం గోవిందప్పకు అందాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు.. వాయుసేన చీఫ్ సీరియస్!

రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టుల విషయంలో జాప్యం జరుగుతుండటంపై భారత వాయుసేన చీఫ్ అమర్‌ప్రీత్ సింగ్ సీరియస్ అయ్యారు. కాంట్రాక్టుల మీద సంతకాలు జరుగుతాయి గానీ డెలివరీలు మాత్రం సకాలంలో మొదలుకావని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో పాల్గొన్న అమర్‌ప్రీత్ సింగ్.. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎదుటే ఈ వ్యాఖ్యలు చేశారు. అనేకసార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయని, కానీ ఆయుధాలు మాత్రం ఎప్పటికీ అందవని అన్నారు. టైమ్‌లైన్ అనేది ప్రధాన సమస్యగా మారిందన్న వాయుసేన చీఫ్.. సకాలంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తికాలేదన్నారు. నిర్దేశిత గడువుకు తగ్గట్లు పని చేయనప్పుడు వాగ్దానాలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైందన్నారు అమర్‌ప్రీత్. తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ ఇంకా అందుబాటులోకి రాలేదన్నారు. ఆమ్కా ఫైటర్‌కు సంబంధించిన నమూనా విమానమూ రాలేదన్నారు ఎయిర్ మార్షల్ చీఫ్.మాట ఇస్తే.. నెరవేర్చాలి!మన భద్రతా దళాలు-పరిశ్రమ మధ్య నమ్మకం పెరగాల్సిన అవసరం ఉందన్నారు అమర్‌ప్రీత్ సింగ్. పారదర్శకత ఆవశ్యకత ఉందని, మాట ఇస్తే దాన్ని అందించి తీరాలని ఆయన స్పష్టం చేశారు. మేకిన్ ఇండియా కోసం వాయుసేన తీవ్రంగా కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే రేపటికి సన్నద్ధం కాగలమని ఎయిర్ మార్షల్ చీఫ్ తెలిపారు. వచ్చే 10 ఏళ్లలో మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవనే నమ్మకం ఉందన్నారు.

## ఐరనగాల్ గ్రామస్తులతో సబ్ కలెక్టర్ ముఖాముఖి



మంత్రాలయం(విజయ సారథి):కోసిగి మండలం ఐరనగల్ గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు భూ సేకరణ నిమిత్తం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . రైతులతో ముఖాముఖి నిర్వహించి రైల్వే బ్రిడ్జి నిర్మాణం గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రుద్ర గౌడ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం నందు పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన దుద్ది గ్రామంలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న రీ సర్వే సంబంధించిన ప్రక్రియను ఆదోని సబ్ కలెక్టర్ మోరియా పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంబంధిత అధికారులతో కలిసి రీ సర్వే సంబంధించిన అంశాలపై చర్చించారు .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రుద్ర గౌడ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా కడప దర్గా :శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు.శంకర్.



శ్రీకాకుళం(విజయ సారథి):మత సామరస్యానికి ప్రతీకగా కడప దర్గా నిలుస్తుందని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. ఈ స్సందర్భంగా ఎమ్యెల్యే మాట్లాడుతూ కడపలోని పెద్ద దర్గాను సందర్శించానన్నారు. దర్గా వద్ద ఆయనకు ఘనస్వాగతం లభించగా, దర్గా మతపెద్దలు సాంప్రదాయ రీతిలో తలపాగా చుట్టారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాటివిశిష్ఠను తెలుసుకున్నారు. కడప పెద్ద దర్గాకు ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, మత సామరస్యానికి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సేవలకు మారు పేరుగా దర్గా పెద్దల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేస్తూ, ఇక్కడ నైపుణ్యాభివృద్ధిపై పేద యువతులకు ప్రత్యేక శిక్షణను ఇస్తూ అండగా ఉంటూ, రక్తదాన శిబిరాలను సైతం నిర్వహిస్తున్నారన్నారు. కులమతాల బేధం లేకుండా అందరూ బాగుండాలనే ఉద్దేశ్యంతో సందర్శించానని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఉద్యోగ ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఉద్యోగ ప్రకటన విడుదల చేసింది. హైకోర్టుల్లో ఖాళీగా ఉన్న 245 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ కేటగిరిలలో రెగ్యులర్ బెస్‌లో 242 పోస్టులు, అలాగే, కాంట్రాక్ట్ పద్ధతిలో 3 పోస్టులకు భర్తీ చేయనుంది. ఈ



మేరకు న్యాయశాఖ కార్యదర్శి జి. ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.కాగా, ఏపీలో ఉద్యోగ నియమాకాలు నెమ్మదిగా ఊపందుకంటున్నాయి. ఇప్పటికే 16,347 పోస్టులతో ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్ 2025 విడుదల చేసిన సంగతి తెలిసిందే. అలాగే.. రాష్ట్రంలోని పలు జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకై ఇటీవల కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1620 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే..తాజాగా, ఏపీ హైకోర్టులో ఖాళీగా ఉన్న 245 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైట్

## జగన్నాథ గట్టు పై ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.



కర్నూలు(విజయ సారథి):జగన్నాథ గట్టు పై ఉన్న ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.గురువారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు వద్ద వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగన్నాథ గట్టు వద్ద టిడ్ కో గృహాలకు, క్లస్టర్ యూనివర్సిటీ కి, ఐఐటీడిఎమ్ కు, ఇతర సంస్థల కోసం కేటాయించిన భూములను పరిశీలించారు. మ్యాపుల ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సంస్థల ఏర్పాటుకు కేటాయించిన భూములకు సంబంధించి సమగ్రమైన వివరాలతో నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆర్డీవో, తహసీల్దార్లు ను ఆదేశించారు.సిల్వర్ జూబ్లీ క్లస్టర్ యూనివర్సిటీ కి సంబంధించి నిర్మాణ పనులకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధుల విడుదల కు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, మరొక సారి డిఓ లెటర్ సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సిల్వర్ జూబ్లీ క్లస్టర్ ఈఈ ను ఆదేశించారు.అనంతరం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టు పైన ఉన్న రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం , దర్గా లను కలెక్టర్ దర్శించుకొన్నారు. ఇలాంటి టూరిస్ట్ ప్రదేశాలను ప్రజలకు తెలియచేసే విధంగా పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్, క్లస్టర్ యూనివర్సిటీ ఈఈ లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

### నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ

అనంతపురం(విజయ సారథి):అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగర పాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ




శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం అరగంటసేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, ప్రజలందరి కోసం తమ ప్రాణాలు త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బి హైమావతి



కర్నూలు(విజయ సారథి):కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బి హైమావతిని నియమించడమైనది. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ బొగ్గుల హైమావతిని కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించడమైనది. హైమావతి కి మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, అనంత రత్నం మాదిగ లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తనను మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినందుకు అధిష్టానం పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేయుచున్నానని, చాలా గౌరవంగా ఉన్నదనీ కావున పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకొని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఏ లలితమ్మ, సి స్వప్న ఎస్ సలోమి, సి మాణిక్యమ్మ, రాజేశ్వరి, మల్లికా దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి



ఆదోని(విజయ సారథి):ఆదోని పట్టణంలోని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్టాండ్ పరిసరాలలో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలపై గురువారం ఉదయం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బస్టాండ్ లో మౌలిక సదుపాయాలు, పార్కింగ్, హోటళ్ళ పరిస్థితులు పరిశీలించిన సబ్ కలెక్టర్, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు తాగునీటి వసతి మెరుగుపరచాలని, టాయిలెట్లను శుభ్రంగా ఉంచాలని డిపో మేనేజర్ కు ఆదేశించారు. బస్ స్టాప్ లో ప్రైవేట్ వాహనాలను అనాదిగా పార్కింగ్ చేయడం గమనించిన సబ్ కలెక్టర్, పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రయాణికులతో మాట్లాడిన సబ్ కలెక్టర్, బస్సుల సమయపాలన, సదుపాయాల గురించి ప్రశ్నించారు. ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేసినా, టాయిలెట్ల పరిశుభ్రత విషయంలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ కు సూచించారు. అంతేగాక బస్టాండ్ ఎంట్రెన్స్ మరియు ఎగ్జిట్ వద్ద రోడ్డు పరిస్థితిని పరిశీలించిన సబ్ కలెక్టర్, తగిన రోడ్డు వసతులు కల్పించాలని ఆదేశించారు.

## రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

అనంతపురం(విజయ సారథి):రైతులు వినూత్నంగా ఆలోచించి వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండలంలోని దెయ్యాలకుంటపల్లి, వెంకటాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలైందని, ఖరీఫ్ లో వేసుకున్న పంటలలో సాంకేతికత ఎలా వాడాలి, దాని నుంచి మంచి ఫలితాలు ఎలా తీసుకోవచ్చు, ఎరువులు సమతుల్యంగా వాడడం, రైతుకు కావాల్సిన యాంత్రికరణ సమాచారం, తదితర అంశాలపై ఈ కార్యక్రమం కింద రైతులతో శాస్త్రవేత్తలు నేరుగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో 700 జిల్లాలలో 2,000 కంటే ఎక్కువ శాస్త్రీయ బృందాల భాగస్వామ్యం, నూతన సాంకేతికత మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం, రైతుల అభిప్రాయాలు మరియు ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ కోసం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమం జూన్ 1వవారం వరకు ఉంటుందని, రోజుకు రెండు గ్రామాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్నారు. ప్రైమరీ సెక్టార్ పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, ఏపీ సీడ్స్, తదితర వ్యవసాయ అనుబంధ శాఖల పరిధిలో కొద్దిరోజుల కిందట ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు వర్షం ముందస్తుగానే పడిందని, మళ్లీ మధ్యలో అంతరం ఇచ్చి జూన్ 1 వారం నుంచి వర్షం వస్తుందని, సకాలంలో వర్షం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. పోయినసారి 40 శాతం ఎక్కువ పడిందని, ఈసారి 40 శాతం వరకు ఇప్పటికే ఎక్కువ ఉందని, వర్షం ఎక్కువగా రావడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వర్షాధారం కింద పంటలు సాగు చేయడం వల్ల పంటలను నష్టపోవడం జరుగుతుందని, రైతుల వినూత్నంగా ఆలోచించి పంటల సాగు చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతుల వద్దకే వెళ్లి ఖరీఫ్ 2025 పంటల సాగులో రైతులు పాటించవలసిన మెలకువలు తెలియజేయడం జరుగుతుందని, రైతులు దీనిని గమనించాలన్నారు. జిల్లా యంత్రాంగం కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, కాల్ సెంటర్ కు కాల్ చేస్తే సమస్య తెలియజేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వికసిత కృషి సంకల్ప అభియాన్, కిసాన్ సారధి పాంప్లెట్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఇంచార్జి జిల్లా ఉద్యాన



అధికారి, ప్రకృతి వ్యవసాయం డిపిఎంలు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను, ఉపయోగాలను వివరించారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ ఎస్ఎన్.మహేశ్వరి, రెడ్డిపల్లి ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న, శాస్త్రవేత్త డా.శశికళ, ఇంచార్జి జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్ ఖాన్, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మానాయక్, ఆత్మ పిడి మద్దిలేటి, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, వెటర్నరీ ఏడీ రత్నకుమార్, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ, ఎడిఎలు, ఏఓలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com